నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 23-8-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:18 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికీ అందం

ఊతమునిడి-వ్యోమమునకు
పూతాత్ముల బంపునట్టి పుణ్య మొనర్పన్
జాతీయ వ్యోమ దినమును
చేతము లుప్పొంగురీతి చేయగ వలయున్

(ఆగష్టు 23 జాతీయ వ్యోమ దినం / national space day)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

గత పాలన వర్తమాన
గమనాలకు ఒక పాఠం
విస్మరిస్తే ప్రభుత్వాలు
వైఫల్యాలే చెలగాటం
అదిచేస్తం ఇదిచేస్తం
ఆశయాలు మంచికే
నేలవిడిచి సాము చేస్తే
నెరవేరుడు కంచికే

-వేల్పుల నారాయణ
9440433475

ముఖ్యమంత్రితో మంద కృష్ణ మాదిగ భేటీ

-ఎస్సీ వర్గీకరణ తీర్పును వెంటనే అమలు చేయండి
-ఇప్పటికే ఎంతో నష్ట పోయాం
-తక్షణం అమలునకు కార్యచరణ ప్రారంభించండి
-సీఎంకు మంద కృష్ణమాదిగ వినతి

హైదరాబాద్, ఆగష్టు 22 :ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ముఖ్యమంత్రికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలోనేడు ఆయన సీఎంను కలిశారు. ఈ సందర్భంగా మంద మాట్లాడుతూ, ఇప్పటికే వర్గీకరణ విషయంలో ఎంతో జాప్యం జరిగిందని , దీని వల్ల మాదిగలకు అన్యాయం జరిగిందన్నారు.. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు తక్షణం అందించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని రేవంత్ ను కోరారు.. సీఎంని కలిసిన వారిలో మంత్రి దామోదర రాజనరసింహ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ తదితరులు ఉన్నారు.

లోయలోకి దూసుకెళ్లిన బస్సు.. ఆరుగురు దుర్మరణం

న్యూఢిల్లీ, ఆగష్టు 22 జమ్మూ కాశ్మీర్ లేహ్‌లోని దుర్బుక్ ప్రాంతంలో గురువారం ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు స్కూల్ బస్సు 200 మీటర్ల లోతైన లోయలో పడింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. మరో 22 మంది గాయపడినట్లు సమాచారం. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న రెస్క్యూ టీం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం.. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

పెళ్లికి హాజరయ్యేందుకు వెళుతండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ బస్సులో ఇద్దరు పిల్లలు, 23 మంది స్కూల్ ఉద్యోగులు సహా దాదాపు 25 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఒక ఉద్యోగి వివాహానికి హాజరయ్యేందుకు దుర్బుక్‌కు వెళ్తుండగా దుర్బుక్ మోడ్ సమీపంలో లోతైన లోయలో పడిపోయింది.

కాగా.. గాయపడిన వారిని లేహ్ జిల్లా ఆసుపత్రికి తరలించడానికి ప్రభుత్వం మూడు హెలికాప్టర్లను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో.. ఇండియన్ ఆర్మీ, లడఖ్ పోలీస్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులు మరియు స్థానిక నివాసితులు క్షతగాత్రులను ఆరోగ్య కేంద్రాలకు తరలించడంలో సహాయపడ్డారు. ప్రస్తుతం క్షతగాత్రులు లేహ్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాలు అందజేసిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ, ఆగష్టు 22 : భారత ప్రభుత్వం తొట్టతొలిసారి అత్యున్నత సైన్స్ పురస్కారాన్నిఅందజేసింది. ప్రఖ్యాత బయోకెమిస్ట్, బెంగుళూరు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ మాజీ డైరెక్టర్ గోవిందరాజన్ పద్మనాభన్‌ను విజ్ఞాన రత్న అవార్డుతో సత్కరించారు. రాష్ట్రపతిభవన్‌లో ఉన్న గణతంత్ర మండపంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఈ పురస్కారాన్ని ఇవాళ అందజేశారు. 13 విజ్ఞాన్ శ్రీ పురస్కార్, 18 విజ్ఞాన్ యువ -శాంతి స్వరూప్ భట్నాగర్ ప్రైజ్‌లు, ఒక విజ్ఞాన్ టీమ్ అవార్డును కూడా రాష్ట్రపతి అందజేశారు. చంద్రయాన్-3 మిషన్‌లో పాల్గొన్న శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందానికి విజ్ఞాన్ టీమ్ అవార్డు దక్కింది. ప్రాజెక్టు డైరెక్టర్ పీ వీరముత్తువేల్ ఆ అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీతలందరికీ ఓ మెడల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని ఇచ్చారు.

రాష్ట్రంలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..

హైదరాబాద్, ఆగష్టు 22 :రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

ఇవాళ ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం నాడు నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

శనివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

సుప్రీంకోర్టు విజ్ఞప్తితో.. 11 రోజుల సమ్మెను విరమించిన ఎయిమ్స్ వైద్యులు

న్యూఢిల్లీ, ఆగష్టు 22 సుప్రీంకోర్టు విజ్ఞప్తితో 11 రోజుల సమ్మెను ఎయిమ్స్ వైద్యులు విరమించారు. (ఎఎఐటూ అజీత్రీత్రీబ నాటటనాబితీతినవ) దేశ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజాసేవా స్ఫూర్తితో డాక్టర్ల సమ్మెను విరమించినట్లు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్డీఏ) పేర్కొంది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనను విడుదల చేసింది. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై దారుణ హత్యాచారానికి నిరసనగా ఎయిమ్స్ వైద్యులు సమ్మెబాట పట్టారు. అయితే ఈ కేసుపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో డాక్టర్లు సమ్మె విరమించి విధుల్లో చేరాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డీవై చంద్రచూడ్ గురువారం అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో 11 రోజుల సమ్మెను విరమిస్తున్నట్లు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్డీఏ) తెలిపింది. కోర్టు చర్యను అభినందిస్తున్నామని, కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉండాలని నిర్ణయించినట్లు పేర్కొంది. పేషెంట్ కేర్ తమ మొదటి ప్రాధాన్యత అని వెల్లడించింది.

కాగా, ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ సంఘటన, దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సిబ్బంది భద్రతకు సంబంధించిన విస్తృత సమస్యను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టుకు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది. సుప్రీంకోర్టు అప్పీల్ మేరకు దేశ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజాసేవా స్ఫూర్తితో 11 రోజుల సమ్మెను విరమించుకోవాలని నిర్ణయించినట్లు ప్రకటనలో పేర్కొంది.

ప్రజాస్వామ్యానికి భారత్ తల్లివంటిది

పోలండ్‌తో భారతదేశపు విలువలను పంచుకోవడం వల్ల రెండు దేశాలు చేరువయ్యాయి

న్యూఢిల్లీ, ఆగష్టు 22 ప్రధానమంత్రికి ప్రవాస భారతీయులు ఆత్మీయతతో, ఉత్సాహంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏళ్ల తర్వాత భారత ప్రధానమంత్రి పోలండ్‌లో పర్యటిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్-పోలండ్ సంబంధాలను బలోపేతం చేసేందుకు పోలండ్ అధ్యక్షుడు ఆండ్రేజ్ దుడా, ప్రధానమంత్రి డోనాల్డ్ టస్క్ తో సమావేశానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యానికి భారత్ తల్లివంటిదని, పోలండ్‌తో భారతదేశపు విలువలను పంచుకోవడం వల్ల రెండు దేశాలు చేరువయ్యాయని అన్నారు.

ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంలో ప్రవాస భారతీయుల గణనీయ తోడ్పాటును ప్రధానమంత్రి ప్రశంసించారు. ఆపరేషన్ గంగాను విజయవంతం చేయడంలోనూ వారు పోషించిన పాత్రను అభినందించారు. భారత్‌లో పర్యాటకానికి ప్రచారకర్తలుగా మారి, దేశ అభివృద్ధిలో భాగం కావాలని ఆయన ప్రవాసులకు పిలుపునిచ్చారు. దోబ్రి మహారాజా, కోల్హాపూర్, మోంటే క్యాసినో యుద్ధ స్మారకాలు ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న శక్తివంతమైన సంబంధాలకు గొప్ప ఉదాహరణలని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రత్యేక బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి గానూ జమ్‌సాహేబ్ మెమోరియల్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రధానమంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమం కింద ప్రతి ఏడాదీ 20 మంది పోలండ్ యువతను భారత్‌కు ఆహ్వానించనున్నట్లు చెప్పారు. గుజరాత్‌లో భూకంపం సంభవించినప్పుడు పోలండ్ అందించిన సాయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.

గత పదేళ్లలో భారత్ సాధించిన సమూలమైన పురోగతి గురించి ప్రధానమంత్రి మాట్లాడారు. మరికొన్ని సంవత్సరాల్లో భారత్ ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్‌గా ? అంటే అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారాలనే తన సంకల్పం గురించి ఆయన మాట్లాడారు. హరిత వృద్ధి దిశగా నూతన సాంకేతికత, స్వచ్ఛ ఇంధన రంగాల్లో పోలండ్, భారత్ బలాన్నిస్వాయత్తం చేసుకోవాలని పెంపొందించుకుంటున్నట్లు చెప్పారు.

"వసుదైవ కుటుంబం" అనేది భారత్ విశ్వాసమని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ప్రపంచ సంక్షేమానికి సహకారాన్ని అందించడానికి, మానవతా సంక్షోభంలో మొదట స్పందించడానికి ఇదే స్ఫూర్తి నింపుతోందని అన్నారు.

కాలువలో చిన్నారి మృతదేహం

నిజామాబాద్, ఆగష్టు 22 :ప్రమాదవశాత్తు నాలాలో పడి గల్లంతయి న చిన్నారి మృతదేహం లభించింది. మా పాపకు ఎలాంటి హాని జరగదు.. పాపకు ఏమీ కాదు అంటూ.. ఎంతో ఆశతో ఎదురుచూసిన ఆ చిన్నారి తల్లిదండ్రుల ను శోకసముద్రంలో ముంచింది.

చిన్నారి మృతదేహాన్ని ఒక్కసారిగా చూసిన తల్లి దండ్రులు గుండెలవిసేలా రోదించారు. రోజువారి పనుల్లో భాగంగా బుధవారం ఉదయం తల్లిదండ్రులు ఆ చిన్నారికి బాయ్ బాయ్ అంటూ వెళ్లిన వారికి అదే చివరి చూపుగా మిగిలిందంటూ వారి రోధన వర్ణాతీతం.

నిజాంబాద్ నగరంలోని ఆనంద్ నగర్ లో బుధవారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు రెండు సంవత్సరాల అనన్య (అను) పడి గల్లంతైన విషయం విధితమే. డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫైర్ డిపార్ట్మెంట్, మున్సిపల్ ,రెవెన్యూ ,పోలీస్ శాఖ సంయుక్తంగా ప్రత్యేక బృందాలుగా బుధవారం అర్ధరాత్రి వరకు గాలింపు చేశారు. చీకటి కావడంతో గురువారం ఉదయం ప్రత్యేక బృందం మురుగు కాలు వలో గాలిస్తుండగా చిన్నారి కాలువలో పడిన స్థలం నుంచి 100 మీటర్ల దూరంలో చిన్నారి మృతదేహం లభమైంది.

రెస్క్యూ టీం మృతదేహాన్ని వెలికి తీశారు. చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అమెరికాలో 90 అడుగుల ఎత్తైన హనుమాన్ విగ్రహం..

న్యూఢిల్లీ, ఆగష్టు 22 అమెరికాలోని టెక్సాస్‌లో భారీ హనుమాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. హూస్టన్ సమీపంలో ఆ మహావిగ్రహాన్ని ఆవిష్కరించారు. 90 ఫీట్ల ఎత్తైన ఆ విగ్రహం.. అమెరికా ఆధ్యాత్మిక, సాంస్కృతిక విపణిలో కొత్త మైలురాయి అవుతుందని పేర్కొన్నారు. హూస్టన్‌లో ఉన్న ఈ విగ్రహం.. ఎన్నో మైళ్ల దూరం నుంచి కనిపిస్తున్నది. అమెరికాలో ఉన్న మూడవ అతిపెద్ద విగ్రహంగా రికార్డు క్రియేట్ చేసింది. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ(151 ఫీట్లు), ఫ్లోరిడాలోని హల్లండేలా బీచ్‌లో పెగాసస్-డ్రాగన్(110 ఫీట్లు) విగ్రహం తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.

సుగర్ ల్యాండ్‌లో ఉన్న అష్టలక్ష్మీ ఆలయంలో హనుమాన్ మూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆగస్టు 15 నుంచి 18 వరకు జరిగిన ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో దీన్ని ఓపెన్ చేశారు. సీతా రాములను ఒక్కటి చేయడంలో హనుమంతుడు కీలక పాత్ర పోషించినట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

శ్రీ చిన్న జీయర్ స్వామిజీ చేతుల మీదుగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఓపెనింగ్ కార్యక్రమం సమయంలో హెలికాప్టర్ ద్వారా పువ్వులు, పవిత్ర జలాన్ని చల్లారు. హనుమంతుడి మెడలో 72 ఫీట్ల పూలమాలను వేశారు. అమెరికా ఆధ్యాత్మిక, సాంస్కృతిక జగత్తులో ఈ విగ్రహం ఓ మైలురాయిగా నిలుస్తుందని నిర్వాహకులు చెప్పారు

తార్నాకలో నేల కూలిన భారీ వృక్షం.. తెగిన హైటెన్షన్ విద్యుత్ వైర్లు



హైదరాబాద్, ఆగష్టు 22 :తార్నాక(జీతీనిజీనిజీ) స్ట్రీట్ నెంబర్ 2లో భారీ వృక్షం నేలకూలింది. చెట్టు కొమ్మలు హైటెన్షన్ విద్యుత్ వైర్లపై పడడంతో వైర్లు తెగిపడ్డాయి. ఆ సమయంలో వైర్ల కింద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి హుటాహుటిన డీఆర్ఎస్ బృందం, హార్టికల్చర్, విద్యుత్, శానిటేషన్ అధికారులను అప్రమత్తం చేసి, అక్కడికి చేరుకున్నారు. చెట్ల కొమ్మలను తొలగింపజేసి, సమస్యను పరిష్కరింపజేశారు. తార్నాక డివిజన్‌లోని ప్రతి కాలనీలో ప్రమాదకర స్థితిలో ఉన్న చెట్లను గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ డీఈ..

హైదరాబాద్, ఆగష్టు 22 :ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి చిక్కాడు.

వనస్థలిపురం సూపరింటెండెంట్ కార్యాలయంలో డివిజనల్ ఇంజనీర్ టి.రామ్మోహన్ నాయుడు (గురువారం) లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు, రెండు విద్యుత్ లైన్లను ఒకచోట నుంచి మరోచోటికి మార్చేందుకు డీఈ రామ్మోహన్ నాయుడు రూ.18 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు.



మానవ జీవితాల్లో వెలుగులు నింపిన జాబిలి యాత్ర !

(23 ఆగష్టు ప్రథమ "జాతీయ అంతరిక్ష దినోత్సవం" సందర్భంగా)

అంతరిక్ష ప్రయోగాలు, ప్రయాణాలు, పరిశోధనలు అత్యంత ఉత్తేజకరంగా కనిపిస్తున్నప్పటికీ వాటి ప్రయోగాల్లో బహు సంక్లిష్టతలు, సవాళ్ళు ఉన్నాయనే విషయం చంద్రయాన్-3 ప్రయోగ ప్రక్రియలు రుజువు చేస్తున్నాయి. చంద్రయాన్-1, చంద్రయాన్-2 ప్రయోగాలు పాక్షికంగా విజయం సాధించినప్పటికీ ఆ చేదు అమూల్య అనుభవాలు చంద్రయాన్-3 విజయానికి బాటలు వేశాయనడంలో అతిశయోక్తి లేదు. ప్రపంచ దేశాలను, ముఖ్యంగా అంతరిక్ష రంగంలో ముందున్న అమెరికా, రష్యా, చైనా లాంటి దేశాలు సహితం ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 విజయంతో ఆశ్చర్యకరంగా, ఈర్ష్యగా భవ్య భారతం వైపు చూస్తూ, తమని తామే గిల్లుకుంటూ నొప్పిని భరిస్తూ నమ్మవలసి వస్తున్నది. ఈ అసాధారణ విజయంతో విశ్వవ్యాప్తంగా స్థిరపడిన భారతీయ పౌర సమాజం కాలరెగరేస్తూ "జై భారత్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్" అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నిందించడం ఇంకా మన మనోపొరలను దాటి పోలేదు. చందమామ ఒడిలో వాలిన చంద్రయాన్-3 ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన అశేష విశ్వ మానవాళి కళ్ళ నిండా ఆనందభాష్పాల సంతోష ప్రవాహాలు ఏరులై పారడం మనకు ఓ మంచి అనుభవంగా నిలుస్తున్నది.

తొలి జాతీయ అంతరిక్ష దినం -2024:

చంద్రయాన్-3 విజయంతో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో దూకుడు పెంచుతూ, నాసా లాంటి ప్రఖ్యాత అంతరిక్ష పరిశోధనల సంస్థలతో కలిసి మరి కొన్ని అసాధారణ అంతరిక్ష పరిశోధనలకు పూనుకోవడం జరుగుతున్నది. 23 ఆగష్టు 2023 శుభ మలి సంధ్య వేళ (6:04 గంటలకు) వెన్నెల రేడు ఉపరితలంపై తడబడకుండా "విక్రమ్" నెమ్మదిగా, ధైర్యంగా, స్థిరంగా, మృదువుగా ఎంపిక చేసిన మార్గంలో తొలిసారి చంద్రమండల దక్షిణ ధ్రువపు 'శివశక్తి' ఒడిలో కాలుమోపడంతో ఆ ఘనత సాధించిన నాలుగవ దేశంగా యూఎస్, రష్యా, చైనా దేశాల సరసన సగర్వంగా నిలవడం ఓ చరిత్రగా నమోదు అయ్యింది. నాడు విదేశీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ చంద్రయాన్-3 ల్యాండింగ్‌ను మనతో పాటు ప్రత్యక్ష ప్రసారంలో చూస్తూ ఇస్రో శాస్త్రవేత్తల సమిష్టి కృషిని కొనియాడడం, 23 ఆగస్టును 'జాతీయ అంతరిక్ష దినోత్సవం (నేషనల్ స్పేస్ డే)"గా ప్రతి ఏట దేశవ్యాప్తంగా విజయోత్సవాలు జరుపుకుందామని, ఈ అద్వితీయ విజయం నేటి విద్యార్థినీవిద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్‌ను నింపుతుందని ప్రకటించడం ముదావహం. తొలి జాతీయ అంతరిక్ష దినం-2024 నినాదంగా "చంద్రున్ని తాకుతూ సామాన్యుల జీవితాలను తాకి మెరుగు పరచడం: భారత అంతరిక్ష ఘన చరిత్ర (టచింగ్ లైఫ్స్ వైల్ టచింగ్ ది మూన్ : ఇండియాస్ స్పేస్ సాగా)" అనే అంశాన్ని తీసుకున్నారు. ఇస్రో సాధించిన ఈ అపూర్వ విజయంలో వేల మంది అంతరిక్ష శాస్త్రవేత్తలు, సంబంధిత పరిశ్రమలు, స్టార్ట్‌అప్‌లు, విజ్ఞానగనులు తమ తమ సహాయాలను అందజేసి విజయానికి దోహదపడ్డారని మరువరాదు.

నాటి విక్రమ్ సారాభాయ్ నుంచి నేటి సోమనాథ్ వరకు:

1962లో నాటి డా: విక్రమ్ సారాభాయ్ చొరవతో ప్రారంభమైన అంతరిక్ష పరిశోధనాత్మక యాత్రలు కొనసాగుతూ, ఆచార్య సతీష్ ధవన్ ముందు చూపుతో కొత్త పుంతలు తొక్కుతూ, అంతరిక్ష వనరులను మానవాళి వికాసానికి అందుబాటులోకి తెచ్చేలా (మొత్తం 11 మంది ఇస్రో చైర్మన్లు) నిరంతరం అవిరళ కృషి చేస్తూనే, విజయాలను, పాక్షిక విజయాలను, వైఫల్యాలను దాటుతూ కొనసాగుతూనే ఉన్నాయి. అతి తక్కువ వ్యయంతో (అమెరికా పెట్టే ఖర్చులో నాలుగవ వంతు) భూ-కేంద్రిత ఉపగ్రహాలను (కమ్యూనికేషన్, నావిగేషన్, రిమోట్ సెన్సింగ్ రంగాల ప్రయోజనంతో) ప్రయోగించడంలో భారత్ అద్వితీయ విజయాలను సాధించడం చూసాం. అంతరిక్ష రంగంలో నూతన లక్ష్యాలను నిర్ణయించుకుంటూ, అవసర పాలసీ మార్పులను చేసుకుంటూ ముందుకు సాగడానికి భారత ప్రభుత్వం సమర్థవంత దిశ నిర్దేషణం చేయడం కూడా ఇస్రోలో నూతనోత్తేజాన్ని నింపుతున్నది. చంద్రయాన్-2 సాఫ్ట్ ల్యాండింగ్ దశలో విఫలం కావడం ఇస్రోలో కసిని మరింత పెంచిందని అర్థం అవుతున్నది.

చంద్రయాన్-3 ప్రయోగ సాఫల్యత:

2008లో చంద్రయాన్-1, 2019లో చంద్రయాన్-2 ప్రయోగాలతో 4 లక్షల కిమీ ప్రయాణించి చందమామను చేరడంలో పాక్షిక సఫలత సాధించడం, 2014లో "మార్స్ ఆర్బిటర్ మిషన్"తో 660 మిలియన్ కిమీల సుదీర్ఘ ప్రయాణం చేసి మార్స్ గ్రహాన్ని చేరి పరిశోధనలకు దోహదపడడం చూసాం. చంద్రయాన్ ప్రయోగంలో అత్యంత ప్రధానమైన అంశంగా "సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ"ను "17-మినెట్స్ ఆఫ్ టెర్రర్"గా గుర్తించారు. చంద్రయాన్-3 అంతరిక్ష యాత్రలో 30 కిమీ దూరంలో ఉన్న చంద్రుడి కక్ష్యలోకి చేరి 1.68 కిమీ/సెకను (గంటకు దాదాపు 6050 కిమీ) వేగంతో ప్రయాణిస్తూ, చంద్రమండల ఉపరితలం చేరే సమయంలో 20 నిమిషాల్లోనే (17 మినెట్స్ ఆఫ్ టెర్రర్) వేగాన్ని 0.6 మీటర్లు/సెకన్ల వరకు సమర్థవంతంగా తగ్గించగలగడం, చదునుగా (గుట్టలు, గట్లు, బండరాళ్ళు, లోయలు, గోయ్యి లాంటివి లేకుండా నిర్ధారించుకొని) ఉన్న చంద్రుడి ఉపరితలాన్ని శోధించి మృదువుగా దించడంలో ఇస్రో శాస్త్రవేత్తల సమూహ సమన్వయంతో సఫలీకృతం కావడం హర్షణీయం, అభినందనీయం. భారత ప్రభుత్వ ప్రోత్సాహం, ఇస్రో జట్టు నిరంతర పట్టుదల, అత్యాధునిక అంతరిక్ష శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం, పలు సంబంధిత సంస్థల/ టెక్నీషియన్ల కృషి సమాహారంగా ఈ విజయం తక్కిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

చంద్రయాన్-3 ప్రయోగ ప్రయోజనాలు:

చంద్రయన్-3 విక్రమ్ తీసుకెళ్లిన అత్యాధునిక శాస్త్రసాంకేతిక పరికరాలు ప్రస్తుతం పరిశోధనలు చేస్తూ కొంత విలువైన సమాచారాన్ని పంపించింది. చంద్రమండల కంపనాలు (లూనార్ సీస్మిక్ ఆక్టివిటీ), ప్లాస్మా పర్యావరణం, ధర్మల్ సమాచారాలు, భూమండల స్పెక్ట్రల్ సమాచారం, ప్రజ్ఞా రోవర్ సహాయంతో రసాయన మూలకాలు/నీటి ఉనికి// సమ్మేళనాలు/ఖనిజాలు/అణుపరమాణువుల అన్వేషణలు/ విశ్లేషణలను చంద్రమండల ఒక రోజు (భూమండల 14 రోజులు) పాటు శాస్త్రసాంకేతిక పరిశోధనలు చేయడంలో నిమగ్నమై ఉంటున్నది. జాబిల్లి దక్షిణ ధ్రువంపై కాలుమోపిన చంద్రయాన్-3 తన పరిశోధనలు కొనసాగిస్తూ, నెమ్మదిగా అడుగులు వేస్తూ, నెలరేడు ఉపరితల ఉష్ణోగ్రతల వివరాలను సేకరిస్తూ విలువైన సమాచారాన్ని పంపించడం కూడా జరిగిందని ఇస్రో ప్రకటించడం సంతోషదాయకం. చంద్రుడి ఉపరితలంపై 50.5 డిగ్రీల సెల్సియస్, 80 మి.మీల లోతులో మైనస్ 10 డిగ్రీల ఉష్ణోగ్రతలను రికార్డు చేసిన సమాచారాన్ని పంపించడం కూడా జరిగింది. చంద్రుడి ఉపరితలంపై 20 - 30 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉండవచ్చని శాస్త్రజ్ఞులు చేసిన అంచనాలు నేడు తలకిందులు కావడం కూడా విశేషంగా భావించాలి.

కొత్త ఊపును అందించిన చంద్రయాన్-3 :

2015లో తొలిసారి ఇస్రో ప్రయోగించిన "మల్టీ-వేవ్‌లెంత్ స్పేస్ టెలిస్కోప్" ద్వారా ఖగోళ, నక్షత్రశాస్త్ర పరిశోధనల "ఆస్ట్రోసాట్" కూడా ఇస్రోకు మంచి ఖ్యాతిని కూడగట్టింది. చంద్రమండల పరిశోధనలతో పాటు రానున్న రోజుల్లో ప్రయోగించనున్న "ఆదిత్య-ఎల్1 మిషన్" ద్వారా సూర్యమండల ఉపరితల ప్రక్రియలను శోధించే లక్ష్యంతో ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. అంతరిక్ష గ్రహాలు, ఉపగ్రహాలు, తోక చుక్కలు (కామెట్స్), గ్రహశకలాలు (ఆస్టిరాయిడ్స్) లాంటి భారీ అంతరిక్ష ఆకారాలపై పరిశోధనలు కొనసాగించడానికి అమెరికా నాసా లాంటి అంతర్జాతీయ అంతరిక్ష సంస్థలు, విదేశాలతో భారత్ ఒప్పందం కుదుర్చుకొని ముందుకు సాగడానికి, మానవాళి సంక్షేమాలకు బాటలు వేయడానికి, ఆర్థికాభివృద్ధికి తలుపులు తెరవడానికి, చంద్రయాన్-3 విజయం కొత్త ఉత్సాహానికి తలుపులు తెరిచింది.

ఇలాంటి మరెన్నో అసాధారణ అంతరిక్ష పరిశోధనలు చేస్తూ, ప్రపంచ మానవాళికి మేలు చేయడంలో ఇస్రో ముందుండాలని కోరుకుందాం. చంద్రయాన్-3 విజయంలో తమ శక్తిని, యుక్తిని దారబోసిన మేధావులకు భరతమాత బిడ్డలుగా మనందరం పాదాభినందనాలు తెలుపుతున్నారు.

జై జనాన్ ; జై కిసాన్ ; జై విజ్ఞాన్ ; జై అనుసంధాన్ ; జై చంద్రయాన్-3.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

అందరికీ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం.. మంత్రి కొలుసు

అమరావతి, ఆగష్టు 22 :2029 నాటికి రాష్ట్రంలోని అందరికీ ఇళ్ల నిర్మాణమే లక్ష్యమని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు అండ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, కొండవల్లి, జి.కొండూరు మండలం వెల్లటూరు, మైలవరం మండలం పూరగుట్ట జగనన్న కాలనీల్లో గురువారం స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తో కలిసి పర్యటించారు. కాలనీలో నిర్మించిన, నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణాలకు ప్రాధాన్యమిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, ఆర్థిక క్రమశిక్షణ ఉల్లంఘనల వల్ల గృహ నిర్మాణాలు కుంటుపడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సాయం చేసిన రూ.4,500 కోట్లను రాష్ట్రం ప్రభుత్వం ఇతర కార్యక్రమాలకు వినియోగించిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, తప్పులను అధిగమించి గృహ నిర్మాణాలను పూర్తి చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అర్బన్ ప్రాంతాల్లోని కాలనీల్లో మౌలిక సౌకర్యాల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి అమృత్ పథకంలో నిధుల సేకరణతో పాటు, రూరల్ ప్రాంతాల్లో ఎన్ఆర్ఈజీఎస్, జేజేఎం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం వాటా అందించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం వల్ల కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులకు రాష్ట్రం ప్రభుత్వం వాటా ఇవ్వకపోవడంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయని, అందులో గృహ నిర్మాణ పథకం ఒకటన్నారు.

వంద రోజుల్లో 1.25 లక్షల ఇళ్లు, ఏడాదిలో రాష్ట్రంలో 7 లక్షల ఇళ్లు నిర్మించడమే లక్ష్యమన్నారు. తమ అంచనా ప్రకారం రాష్ట్రంలో ఇంకా ఇళ్లు లేని పేదలు 11లక్షల మంది ఉన్నారని, వారందరికీ ఈ కొత్త పథకంలో ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ? జగనన్న కాలనీల్లో అనర్హులు ఇళ్ల స్థలాలు పొంది ఉంటే పారదర్శకంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. పట్టాలను అర్హులకు కేటాయించి న్యాయం చేస్తామన్నారు. విధానపరమైన నిర్ణయం తీసుకుని ఇబ్రహీంపట్నం జగనన్న కాలనీకి ఎన్టీఆర్ అండ్ మల్లెల అనంత పద్మనాభ రావు కాలనీగా నామకరణం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

స్టీల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం.. ఒకరు మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు..!

అమరావతి, ఆగష్టు 22 :కర్నూలు జిల్లాలోని ఓర్వకల్ జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీలో గురువారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఓర్వకల్లులో జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణ దశలో ఉంది. ఈ క్రమంలో ఉదయం కొంతమంది కార్మికులు పనులు నిర్వహిస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగినట్లు సమాచారం. ఫ్యాక్టరీ మొదటి అంతస్తులో వెల్డింగ్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కేబుళ్లు దగ్ధం కావడంతో రూ.కోటి వరకు నష్టం వాటిల్లినట్లు నిర్వాహకులు వెల్లడిస్తున్నారు. క్షతగాత్రుల వివరాలను కంపెనీ యాజమాన్యం గోప్యంగా ఉంచింది. ఈ విషయంపై స్థానిక ఎస్పీ ను వివరాలు కోరితే తమకు సమాచారం లేదని సమాధానం ఇవ్వడంతో ప్రస్తుతం చనిపోయింది ఒకరా ఇంకా చాలా మంది ఉన్నారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దే..

-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు బొమ్మెర బోయిన రాజు యాదవ్

మహబూబాబాద్, ఆగష్టు 22 :(నేటినిజం ప్రతినిధి): రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టి దేనని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దసాని సురేష్, సీనియర్ నాయకులు బొమ్మరబోయిన రాజు యాదవ్ అన్నారు. గురువారం పెద్దవంగర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రుణ మాఫీ విషయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న విమర్శలు అర్థంలేనివని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో సాగునీరు రాకుండా చేసిన ఘనత దయాకర్ రావు దేనని విమర్శించారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పెద్దవంగర మండలంలోని అవతాపురం, పోచంపల్లి, గంట్లకుంట, ఉప్పరగూడెం గ్రామాల్లోని పంట సాగుకు ఎస్సారెస్పీ జలాలు తీసుకొస్తామని చెప్పి, అధికారం పోయిన తర్వాత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సాగునీరు అందించడం లేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఆరు నెలల్లో ఎస్సారెస్పీ జలాలతో ప్రతి గ్రామంలోని చెరువులను నింపుతామని కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేశారని గుర్తు చేశారు. కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వారనే ఉద్దేశంతో ఉప్పుగల్ రిజర్వాయర్ పనులు జరగకుండా జాప్యం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సొంత నిధులతో పనులు చేయించి దేవరుప్పుల మండలంలో రైతులకు సాగందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, నాయకులు వెంకన్న,గోపాల్ నాయక్, బానోత్ సోమన్న, దాసరి శ్రీనివాస్, బోసగిరి లింగమూర్తి, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, సుధగాని రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నిరంతర వైద్య విద్యా కార్యక్రమంతో యోగాలో విద్య, చికిత్సాపరమైన సామర్థ్యాలను అభివృద్ధి చేస్తున్న ఎన్‌డిఎన్‌ఐవై

న్యూఢిల్లీ, ఆగష్టు 22 :మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా (ఎండిఎన్ఐవై) తన ప్రాంగణంలో 2024 ఆగస్టు 19 నుండి 24 వరకు ఆయుష్ ఉపాధ్యాయులు, వైద్యులు, శాస్త్రవేత్తల కోసం ఆరు రోజుల నిరంతర వైద్య విద్య కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. యోగాలోని తాత్విక, శాస్త్రీయ, ఆచరణాత్మక అంశాలలో విద్య, చికిత్సాపరమైన నైపుణ్యాలను మెరుగుపరచడం, అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆరు రోజుల కార్యక్రమం ద్వారా కార్యక్రమంలో పాల్గొనే వారి-చికిత్సాపరమైన పరిజ్ఞానాన్ని తిరిగి పెంచుకోవడం, మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

ఈ సందర్భంగా ఎండిఎన్ఐవై డైరెక్టర్ డాక్టర్ కాశీనాథ్ సమగండి మాట్లాడుతూ, నిరంతర వైద్య విద్యా కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. "ఆయుష్ మంత్రిత్వ శాఖ సమర్పణలో, రాష్ట్రీయ ఆయుర్వేద విద్యాపీఠ్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రామాణిక వైద్య విధానాలలో యోగాను చేర్చడానికి ఆయుష్ వైద్యుల సామర్థ్యాన్ని పెంపొందించడం కోసం కృషి జరుగుతోందన్నారు. "ప్రత్యేకించి ఎవిడెన్స్ ఆధారిత జ్ఞానంతో ఆయుష్ వైద్యుల రోజువారీ సాధనలో యోగాను భాగం చేయడం కోసం నిరంతర వైద్య విద్య (సీఎంఈ) కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ సమగండి తెలిపారు.

ప్రారంభ సమావేశంలో, సెంటర్ ఫర్ బయోమెడికల్ ఇంజినీరింగ్ (సీబీఎంఈ) విజిటింగ్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కె. దీపక్ ఈ కార్యక్రమ ప్రాముఖ్యతను వివరిస్తూ.. "యోగా, దాని అనుబంధ శాస్త్రాలలో నైపుణ్యాన్ని మెరుగుపరిచే'' ఒక వేదికగా అభివర్ణించారు. "సరైన పరిశోధనా పద్ధతులు లేకుండా, మానవ జీవితంపై యోగ ప్రభావాన్ని రుజువు చేయలేం" అని ఆయన పేర్కొన్నారు. అల్లోపతి శాస్త్రాలలోని పరిశోధనా పద్ధతుల ప్రామాణీకరణను, ఆయుర్జ్ఞాన్ పథకం వంటి కార్యక్రమాల ద్వారా యోగ శాస్త్రాల పరిశోధన పద్ధతులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న ఆయుష్ ప్రయత్నాలతో పోల్చారు. యోగా సాధన సమర్థమైనదనీ, సురక్షితమైనదనీ, శాస్త్రీయంగా ధ్రువీకరించే నిష్పాక్షికమైన సమాచార నిధిని అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ ఉద్దేశంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమం తాజా పరిశోధన పరిజ్ఞానంతో పాటు సంప్రదాయిక యోగ సూత్రాలను కలిపి అందిస్తుంది. భారతదేశ వ్యాప్తంగా ఉన్న యోగ పరిశోధనా రంగ ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. ప్రాప్ యోగా, మాడ్యులేటెడ్ యోగా ఫామ్స్, ప్రాక్టికల్ డెమోన్‌స్ట్రేషన్‌లు, డైట్ అండ్ యోగా, అలాగే ఆయుర్వేదం, యోగా ఏకీకరణ సహా అనేక రకాల అంశాలను సీఎంఈ కార్యక్రమంలో పొందుపరిచారు. ఈ అవకాశం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 30 మందికి అందిస్తున్నారు"

యోగా గురించిన పుస్తక జ్ఞానం, ఆరోగ్యం కోసం యోగాభ్యాసాలు, చికిత్సలో యోగ అనువర్తనాలు, యోగాలో తాజా శాస్త్రీయ పరిశోధనల పోకడలు, ఆధునిక బోధనా పద్ధతులు సహా పలు కీలకమైన అంశాలపై వక్తలు తమ పరిజ్ఞానాన్ని పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి యోగాలోని కీలకమైన అంశాలను గురించి అవగాహనను పెంపొందించడం, సాంప్రదాయిక, సమకాలీన శాస్త్రీయ విధానాలలో వారి జ్ఞానాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

పరిశ్రమలలో సేఫ్టీ ఆడిట్ కు ప్రత్యేక కార్యచరణ - పవన్ కల్యాణ్

అమరావతి, ఆగష్టు 22 :ఫార్మా కంపెనీ బ్లాస్ట్ ప్రమాదంలో యాజమాన్యం నిర్లక్ష్యం ఉన్నట్లు తెలుస్తోందన్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. కాలుష్య నియంత్రణ తన శాఖ పరిధిలో ఉందని, భద్రత వేరే శాఖ కిందికి వస్తుందని చెప్పారు. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని గతంలో చాలా సార్లు చెప్పామన్నారు. అచ్యుతాపురం ఫార్మా ప్రమాదం చాలా బాధాకరమని అన్నారు. మంగళగిరిలోని నివాసంలో నేడు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలు, కార్మికుల భద్రత కోసం సేఫ్టీ ఆడిట్ చేయించాలని అభిప్రాయపడ్డారు. సెప్టెంబర్‌లో విశాఖ జిల్లాకు వెళ్లి భద్రతా చర్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రతి వారం ఏదో ఒక ప్రమాదం జరగడం బాధాకరమని చెప్పారు. సంతాపం తెలిపి పరిహారం ఇవ్వడంతో సమస్య పరిష్కారం కాదన్నారు. రాబోయే 3 నెలల్లో పరిశ్రమల భద్రతపై కార్యాచరణ సిద్ధం చేస్తామన్నారు.

మలి దశ ఉద్యమానికి తొలి అడుగు

పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతంపై ఎన్నోసార్లు కూటమి హామీ ఇచ్చిందని పవన్ కల్యాణ్ అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. 23న ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మలిదశ సంస్కరణలు మొదలుపెట్టామన్నారు. పంచాయతీల్లో ఆగస్టు 15, జనవరి 26న ఉత్సవాల నిర్వహణకు నిధులు పెంచినట్లు వివరించారు. గ్రామసభల్లో యువత, మహిళలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మరింత సమర్థంగా అమలు చేస్తామన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంచేలా చర్యలు తీసుకున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.

వినియోగదారులకు పోషకాహారాన్ని అందిస్తాయి: శ్రీ జోషి

న్యూఢిల్లీ, ఆగష్టు 22 :కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, కొత్త, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ వెంకటేష్ జోషి 60 చౌక ధరల దుకాణాలను జన్ పోషణ్ కేంద్రాలుగా మారుస్తూ పైలట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఫ్‌పిఎస్ సహాయ్ అప్లికేషన్, మేరా రేషన్ యాప్ 2.0, క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, క్వాలిటీ మాన్యువల్ హ్యాండ్‌బుక్, కాంట్రాక్ట్ మాన్యువల్ ఎఫ్‌సిఐ, ఎన్‌ఏబిఎల్ అక్రిడిటేషన్‌లను పొందిన 3 లేబొరేటరీలను కూడా ఆయన ఈరోజు ఇక్కడ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ, ప్రారంభించిన మొత్తం 6 కార్యక్రమాలు ఆహార భద్రత, పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని, పారదర్శకతను తీసుకురావడం, ఖచ్చితమైన నాణ్యత నియంత్రణ, పోషకాహార లోపాన్ని అరికట్టడం, వ్యవస్థలో లీకేజీలను అరికట్టడం కూడా జరుగుతుందని అన్నారు.

గుజరాత్, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్‌లోని 60 చౌక ధరల దుకాణాలను ప్రయోగాత్మకంగా జన్ పోషణ్ కేంద్రాలుగా మార్చుతున్న సందర్భంగా శ్రీ జోషి మాట్లాడుతూ, భారతదేశం అంతటా ఉన్న చౌక ధరల దుకాణం (ఎఫ్‌పిఎస్) డీలర్ల డిమాండ్‌కు జన్ పోషణ్ కేంద్రం పరిష్కారాన్ని అందిస్తుంది. వారి ఆదాయ స్థాయిని పెంచడానికి ఉపకరిస్తుందన్నారు. ఈ కేంద్రాలు వినియోగదారులకు విభిన్న శ్రేణి పోషకాహారంతో కూడిన ఆహార పదార్థాలను అందిస్తాయి. అలాగే ఎఫ్‌పిఎస్ డీలర్‌లకు అదనపు ఆదాయ వనరులను అందిస్తాయి. కేంద్ర ప్రభుత్వం మొదటి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన జన్ పోషణ్ కేంద్రంలో పోషకాహారం కేటగిరీ కింద 50 శాతం ఉత్పత్తులను విక్రయించేందుకు, మిగిలినవి ఇతర గృహోపకరణాలను ఉంచడానికి సదుపాయాన్ని కలిగి ఉంటాయి. కేంద్ర మంత్రి చౌక ధరల దుకాణాల డీలర్లతో కూడా మాట్లాడారు.

గౌరవ ప్రధాన మంత్రి మార్గదర్శకత్వంలో దేశం వికసిత భారత్ 2047 లక్ష్యం దిశగా చైతన్యవంతంగా ముందుకు సాగుతుందని శ్రీ జోషి అన్నారు.

కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ చేపట్టిన కార్యక్రమాలు అటువంటి పరివర్తనకు ఉత్ప్రేరకంగా పనిచేస్తాయని, దేశంలో ఆహార భద్రత పరిధిని పెంచేందుకు దాదాపు రూ. 12 లక్షల కోట్ల ఆర్థిక వ్యయంతో ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పీఎంజికేఏవై)ని మరో ఐదేళ్ల పాటు పొడిగించారని ఆయన వివరించారు. వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్ ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎలాంటి అంతరాయాల్లేకుండా లావాదేవీలను సులభతరం చేస్తోందన్నారు.

డిజిటలైజేషన్‌లో శాఖ చురుకైన ప్రయత్నాల ఫలితంగా లబ్ధిదారులకు వినియోగదారు కేంద్రీకృత సేవలు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. మేరా రేషన్ యాప్ 2.0, క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, క్వాలిటీ మాన్యువల్, కాంట్రాక్ట్ మాన్యువల్, ఎఫ్‌పిఎస్ సహాయ్ అప్లికేషన్, ఎన్‌ఏబిఎల్ అక్రిడిటేషన్ ఆఫ్ లాబొరేటరీస్ ప్రారంభించడం డిజిటలైజేషన్ ప్రయత్నాలకు మరింత ఊపునిస్తుందని తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో మరిన్ని ఆవిష్కరణలు, మొత్తం మెరుగుదలను తీసుకురావడానికి సూచనలను స్వీకరించడానికి డిపార్ట్ మెంటు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

సిద్ధి చేత అభివృద్ధి చేయించిన, ''ఎఫ్ పిఎన్ సహాయ్'' అనేది ఆన్-డిమాండ్ ఇన్‌వాయిస్ బేస్డ్ ఫ

భారత్ - మలేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంపై సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఆగష్టు 22 :తమ దేశంలో పర్యటించాలన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ విన్నపాన్ని మన్నిస్తూ 2024, ఆగస్ట్ 20వ తేదీన మలేషియా ప్రధాన మంత్రి డాటో సెరీ అన్వర్ ఇబ్రహీం భారత పర్యటనకు వచ్చారు. మలేషియా ప్రధాని దక్షిణాసియా ప్రాంతంలో పర్యటించడం ఇదే తొలిసారి కాగా ఇరు దేశాల ప్రధానమంత్రులు తొలిసారిగా సమావేశం అయ్యారు. ఈ సమావేశం ఇరుదేశాల మధ్య మెరుగైన వ్యూహాత్మక సంబధాలకు వేదికైంది. అనేక అంశాలపై జరిగిన విస్తృత స్థాయి చర్చలు భారత్ - మలేషియా మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేశాయి.

మలేషియా విదేశాంగ మంత్రి డాటో సెరీ ఉటామా హాజీ మహ్మద్ బిన్ హాజీ హసన్, పెట్టుబడులు, వర్తకం మరియు పరిశ్రమల శాఖ మంత్రి టెంగ్కు దాతుక్ సెరీ ఉటామా జఫ్రుల్ అబ్దుల్ అజీజ్, పర్యాటకం, కళలు మరియు సాంస్కృతిక శాఖ మంత్రి దాతుక్ సెరీ టియాంగ్ కింగ్ సింగ్, డిజిటల్ శాఖ మంత్రి గోబింద్ సింగ్ డియో అలాగే మానవ వనరుల మంత్రి, శ్రీ స్టీవెన్ సిమ్ సహా ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం ప్రధాని అన్వర్ ఇబ్రహీం వెంట భారత పర్యటనకు హాజరయ్యారు.

ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంకు రాష్ట్రపతి భవన్‌లో సాదర స్వాగతం లభించింది. అనంతరం ఆయన రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు. ఆ తరువాత ఇరు దేశాల ప్రధానుల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఆపై, ఇరువురు ప్రధానులు ద్వైపాక్షిక ఒప్పందాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఇచ్చిన విందుకు మలేషియా ప్రధాని హాజరయ్యారు. భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మును కలిసిన మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం మర్యాదపూర్వకంగా ఆమెతో భేటీ అయ్యారు. అనంతరం భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో భేటీ అయ్యారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్‌ను ఉద్దేశించి మలేషియా ప్రధాని ప్రసంగించారు.

2015లో మొదలైన భారత్-మలేషియా వ్యూహాత్మక భాగస్వామ్యం అనేక రంగాలలో ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో సహాయపడినట్లు ఇరు దేశాల ప్రధానులు అభిప్రాయపడ్డారు. భారత్ - మలేషియా మధ్య అన్ని రంగాలలో పరస్పర సహకారంతో ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయిన క్రమంలో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఈ సంబంధాలను మరింత ఏకీకృతం చేయడానికి ఇది అనుకూల సమయమని ప్రధానులు నిర్ణయించారు.

భారత్, మలేషియా దేశాలతో పాటు ఇరు దేశాల ప్రజల మధ్య నెలకొన్న స్నేహభావం, సామాజిక-సాంస్కృతిక సంబంధాల పట్ల ఇరు దేశాల నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరు దేశాల ఉమ్మడి చరిత్ర, మలేషియాలో ప్రవాస భారతీయుల తోడ్పాటు ఇరు దేశాలను ఆర్థిక వృద్ధి, అభివృద్ధి రంగాలలో విశ్వసనీయమైన భాగస్వాములుగా చేస్తున్నాయి.

రాజకీయం, రక్షణ, భద్రతా సహకారం, ఆర్థిక రంగం, వర్తకం, డిజిటల్ సాంకేతికతలు, అంకుర సంస్థలు, ఫిన్‌టెక్, పునరుత్పాదక ఇంధనాలు సహా ఇంధన రంగం, ఆరోగ్య సంరక్షణ, ఉన్నత విద్య, సంస్కృతి, పర్యాటకం ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు సహా అన్ని రంగాలలో ద్వైపాక్షిక సహకారం గురించి ఇరువురు ప్రధానులు చర్చించారు.

నియామకం, ఉపాధి, కార్మికులను స్వదేశానికి పంపడం; ఆయుర్వేదం, ఇతర సంప్రదాయిక వైద్య విధానాలు, డిజిటల్ సాంకేతికతలు, సంస్కృతి, కళలు మరియు వారసత్వం, పర్యాటకం, ప్రజా పరిపాలన అలాగే పాలనాపరమైన సంస్కరణలు, యువత, క్రీడలు, లాబువాన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అథారిటీ (ఎల్ఎఫ్ఎస్ఎ), ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సెంటర్ సర్వీసెస్ అథారిటీ, ఇండియా (ఐఎఫ్ఎస్‌సిఎ) మధ్య ఆర్థిక సేవల రంగాలలో పరస్పర సహకారంపై ఇరు దేశాల నాయకులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు.

వాయిస్ ఆఫ్ ది గ్లోబల్ సౌత్ సమ్మిట్ (విఓజిఎస్ఎస్) నిర్వహణలో భారతదేశ చొరవను మలేషియా ప్రశంసించింది. దీని ద్వారా గ్లోబల్ సౌత్ దేశాలు తమ ఆందోళనలు, ఆసక్తులు, ప్రాధాన్యతలను చర్చించి, పరిష్కరించుకోవడానికి అలాగే ఆలోచనలను, పరిష్కారాలను పంచుకునేందుకు చక్కటి అవకాశం లభించిందని మలేషియా అభిప్రాయప డింది. విఓజిఎస్ఎస్ మూడు విడతలలోనూ పాలుపంచుకున్న మలేషియాను భారత్ ప్రశంసించింది.

ఇరుదేశాల మధ్య ఉన్నత స్థాయి పర్యటనలు కొనసాగడం పట్ల ఇరువురు ప్రధానులు సంతృప్తి వ్యక్తం చేశారు. సన్నిహిత సంబంధాల ప్రాముఖ్యతను గుర్తిస్తూ, జాయింట్ కమిషన్ సమావేశాలు (జెసిఎమ్‌లు), విదేశాంగ కార్యాలయ స్థాయి సంప్రదింపులు క్రమం తప్పకుండా నిర్వహించడంతో పాటు పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ద్వైపాక్షిక, బహుపాక్షిక సమస్యలపై నిరంతర చర్చలు కొనసాగించేందుకు వారు అంగీకరించారు.

ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఇరుదేశాల పార్లమెంట్ల మధ్య మెరుగైన పరస్పర చర్యలు, సహకారాన్ని ఇరువురు ప్రధానులు ఆకాంక్షించారు.

దేశాల అభివృద్ధిలో యువత పాత్రను గుర్తించిన ఇరువురు ప్రధానమంత్రులు ఈ క్రమంలో, ఇరు దేశాల యువత మధ్య పరస్పర సహకారాన్ని మరింత ప్రోత్సహించేందుకు అంగీకరించారు. ఇరువురు ప్రధానులు ద్వైపాక్షిక వాణిజ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. రెండు దేశాల మెరుగైన వ్యూహాత్మక భాగస్వామ్యానికి వాణిజ్యం మూలాధారమని వారు అంగీకరించారు. ఈ ద్వైపాక్షిక వాణిజ్యం 19.5 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇరు దేశాల పరస్పర ప్రయోజనం కోసం సుస్థిరమైన పద్ధతిలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింతగా పెంపొందించుకోవడానికి ఇరు దేశాలు పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాయి. ఈ విషయంగా వారు ఉన్నత స్థాయి సీఈఓల ఫోరమ్‌కు అభినందనలు తెలిపారు అలాగే 2024, ఆగస్ట్ 19న న్యూఢిల్లీలో తొమ్మిదో సమావేశాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు.

పెరుగుతున్న ద్వైపాక్షిక పెట్టుబడులను ఇరు దేశాల ప్రధానులు స్వాగతించారు అలాగే అనేక రంగాలలో పరస్పర సహకారం, పెట్టుబడులను మరింత ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు. 2025 నాటికి గణనీయమైన పురోగతి సాధించాలనే లక్ష్యంతో ఎఎస్ఇఎఎన్-ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ ఒప్పందం (ఎఐటిఐజిఎ)ను వ్యాపారాలకు మరింత ప్రభావవంతమైనదిగా, వినియోగదారుల హితమైనదిగా, సరళమైనదిగా, వాణిజ్యానికి అనువైనదిగా చేయడం కోసం దానిని సమీక్షించే ప్రక్రియకు మద్దతు ఇవ్వడం అలాగే ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి.

రెండు దేశాల సమకాలీన ఆర్థిక ప్రాధాన్యతలను గుర్తించాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, మలేషియా-భారత్ సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం (ఎమ్ఐసిఇసిఎ) 2వ జాయింట్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం గురించిన చర్చలను ఇరువురు ప్రధానులు స్వాగతించారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులలో స్థానిక కరెన్సీ సెటిల్‌మెంట్ వినియోగాన్ని ప్రోత్సహించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ నెగరా మలేషియా మధ్య పరస్పర సహకారాన్ని ఇరు దేశాల ప్రధానమంత్రులు ప్రశంసించారు అలాగే స్థానిక కరెన్సీ భారత రూపాయి, మలేషియా రింగిట్ల లో ఇన్వాయిస్, సెటిల్‌మెంట్‌ను మరింత సులభతరం చేయడానికి ఇరు దేశాల పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామన్నారు.

డిజిటల్ సహకార రంగంలో, డిజిటల్ టెక్నాలజీస్‌పై అవగాహన ఒప్పందం చేసుకోవడాన్ని ప్రధానమంత్రులిద్దరూ స్వాగతించారు. డిజిటల్ రంగంలో నిమగ్నతకు మార్గనిర్దేశం చేసేందుకు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ బీటుబీ భాగస్వామ్యం, డిజిటల్ కెపాసిటీ బిల్డింగ్, సైబర్ సెక్యూరిటీ, అలాగే 5ఉ, క్వాంటం కంప్యూటింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, ఇంటర్నెట్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల విషయంలో రెండు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని వేగవంతం చేయడం కోసం మలేషియా-ఇండియా డిజిటల్ కౌన్సిల్ ముందస్తు సమావేశం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.

ఇరు దేశాల డిజిటల్ ఆర్థిక ప్రాధాన్యతలను దేశాధినేతలు గుర్తించారు. భారతదేశం యొక్క యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపిఐ) సాధించిన విజయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు అలాగే భారత్, మలేషియాల మధ్య చెల్లింపు వ్యవస్థల రంగంలో కొనసాగుతున్న కృషిని అభినందించారు.

ఇండియా-మలేషియా స్టార్ట్-అప్ అలయన్స్ ద్వారా ఇతర వాటాదారులలో స్టార్ట్-అప్ ఇండియా, మలేషియాకు చెందిన క్రెడిల్ ఫండ్ మధ్య జరుగుతున్న చర్చలను ఇరుపక్షాలు స్వాగతించాయి. అంతరిక్షం, అణు శక్తి, సెమీకండక్టర్స్, టీకాలు, ఇతర ప్రాధాన్య రంగాలు సహా సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఇద్దరు ప్రధానులు అంగీకరించారు.

ద్వైపాక్షిక రక్షణ, భద్రతా భాగస్వామ్యంలో స్థిరమైన, బలమైన సహకారం మెరుగైన వ్యూహాత్మక భాగస్వామ్యానికి కీలకమైన వాటిలో ఒకటిగా ఇరువురు ప్రధానులు అంగీకరించారు. నిరంతర సంప్రదింపులు, చర్చలు, ప్రక్రియలు అలాగే సామర్థ్య నిర్మాణ సహకారం ద్వారా రక్షణ రంగంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. రక్షణ రంగంలో సహకారంతో పాటు రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధిలో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి.

తీవ్రవాదాన్ని తీవ్రంగా ఖండించిన ఇరువురు ప్రధానులు, అన్ని రూపాలలో, వ్యక్తీకరణలలో తీవ్రవాదాన్ని అన్ని దేశాలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఏ దేశమూ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించకూడదని ఇరువురు ప్రధాన మంత్రులు నొక్కిచెప్పారు అలాగే దేశీయ చట్టాలు, అంతర్జాతీయ ఒప్పందాలకు అనుగుణంగా ఉగ్రవాదానికి పాల్పడే వారిని త్వరితగతిన న్యాయస్థానం ఎదుటకు తీసుకువచ్చేందుకు కలిసి పనిచేయడానికి వారు అంగీకరించారు.

ఉగ్రవాదం, అంతర్జాతీయ వ్యవస్థీకృత నేరాల మధ్య సంబంధాలను గుర్తించి, వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు కూడా వారు అంగీకరించారు.

ఉగ్రవాదం సహా ఇతర సాంప్రదాయిక, సంప్రదాయేతర ముప్పులను ఎదుర్కోవడానికి సమాచారాన్ని, ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకోవడం అలాగే ఈ విషయంలో సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి ఇరు దేశాలు అంగీకరించాయి.

ఉన్నత విద్యా రంగంలో సహకారాన్ని మరింత మెరుగుపరిచేందుకు ఇద్దరు ప్రధానులు అంగీకరించారు. సామర్థ్య నిర్మాణంలో బలమైన ద్వైపాక్షిక సహకారం, సన్నిహిత సంబంధాలను గుర్తిస్తూ, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ రంగాలలో భారత దేశపు సాంకేతిక, ఆర్థిక సహకారం (ఐటిఇసి) కార్యక్రమం కింద మలేషియా జాతీయుల కోసం ప్రత్యేకంగా 100 సీట్లు కేటాయించడాన్ని మలేషియా స్వాగతించింది.

భారత ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆయుర్వేద శిక్షణ, పరిశోధనా సంస్థ (ఐటిఆర్ఎ) ద్వారా మలేషియాలోని టుంకు అబ్దుల్ రెహమాన్ యూనివర్శిటీలో ఆయుర్వేద పీఠాన్ని ఏర్పాటు చేయడం సహా, ఇరుదేశాల భాగస్వామ్యాన్ని కొనసాగించడం పట్ల తమ నిబద్ధతను ఇద్దరు ప్రధానులు స్పష్టం చేశారు.

ఫార్మా కోసియా సహకారంపై ముందుగానే అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. యూనివర్శిటీ మలయా (యూఎమ్)లో తిరువల్లువర్ చైర్ ఆఫ్ ఇండియన్ స్టడీస్ ఏర్పాటుకు సంబంధించిన చర్చలను ఇరుపక్షాలు స్వాగతించాయి.

ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి, సామర్థ్యాల పెంపు అలాగే వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికతల వినియోగం సహా వ్యవసాయ రంగంలో సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి ఇరుపక్షాలు ఎదురుచూస్తున్నాయి. ఇరు దేశాల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సాంస్కృతిక-అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆడియో-విజువల్ సహనిర్మాణంలో సహకారాన్ని విస్తరించుకోవాలని ఇద్దరు ప్రధానులు నిర్ణయించారు.

సుస్థిర ఇంధనాన్ని ప్రోత్సహించడంలో, వాతావరణ మార్పులకు అనుగుణంగా సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని ఇద్దరు ప్రధానులు నిర్ణయించారు. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ (ఐఎస్ఎ) మరియు కొయలిషన్ ఫర్ డిజాస్టర్ రెసిలెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (సిడిఆర్ఐ) ఏర్పాటులో భారతదేశ చొరవను మలేషియా అభినందించినది. ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ (ఐబిసిఎ) వ్యవస్థాపక సభ్య దేశంగా చేరాలన్న మలేషియా నిర్ణయాన్ని కూడా భారత్ స్వాగతించింది. ఐబిసిఎ ముసాయిదా ఒప్పందంపై చర్చలను త్వరితగతిన ముగించాలని ఇద్దరు ప్రధానులు నిర్ణయించారు.

మలేషియా ఆర్థిక వ్యవస్థకు మలేషియాలోని భారతీయ పౌరుల నిరంతర, విలువైన సహకారాన్ని ఇద్దరు ప్రధానులు స్వాగతించారు. ఇరు దేశాల మధ్య నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల రాకపోకలను మరింత క్రమబద్ధీకరించడానికి, బలోపేతం చేయడానికి కూడా వారు అంగీకరించారు.

రెండు దేశాల మధ్య పర్యాటకం, ప్రజల మధ్య పరస్పర సంప్రదింపులను ప్రోత్సహించడానికి ప్రత్యేకించి రెండు దేశాలు వీసా నిబంధనలను సడలించడం సహా ఇటీవల చేపట్టిన కార్యక్రమాలను ఇద్దరు ప్రధానులు స్వాగతించారు. పర్యాటక సహకారాన్ని పెంపొందించుకోవడం, సుస్థిర పర్యాటకంలో ఉత్తమ పద్ధతులను పంచుకోవడం అలాగే రెండు దేశాల మధ్య పర్యాటకాన్ని అభివృద్ధి చేసే అవకాశాలను అన్వేషించడం వంటి చర్యల పట్ల ప్రధానమంత్రులు ఇరువురూ తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. 2026 సంవత్సరాన్ని విజిట్ మలేషియా సంవత్సరంగా భారత్ గుర్తించింది, ఈ సంవత్సరం వేడుకలకు భారత్ నుండి అధిక సంఖ్యలో పర్యాటకులను మలేషియా స్వాగతిస్తున్నది. రెండు దేశాల మధ్య సంబంధాలు పర్యాటకుల తాకిడి అధికంగా ఉండేందుకు కీలకమని ఇరుదేశాల నాయకులు అంగీకరించారు అలాగే రెండు దేశాల మధ్య విమాన కనెక్టివిటీని మెరుగుపరచడానికి చర్చలు కొనసాగించాలని ఇరు దేశాల పౌర విమానయాన అధికారులకు సూచించారు.

యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ద లా ఆఫ్ ద సీ (యుఎన్‌సిఎల్ఓఎస్) 1982కు అనుగుణంగా, అంతర్జాతీయ న్యాయ సూత్రాల ఆధారంగా నావిగేషన్, ఓవర్‌ఫ్లైట్ స్వేచ్ఛను అలాగే అవరోధం లేని చట్టబద్ధమైన వాణిజ్యాన్ని గౌరవించడం పట్ల ఇద్దరు నాయకులు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. యుఎన్‌సిఎల్ ఓఎస్ 1982తో సహా అంతర్జాతీయ చట్టం యొక్క ప్రపంచ ఆమోదం పొందిన నియమాలకు అనుగుణంగా అన్ని పక్షాలు శాంతియుత మార్గాల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని ఇరువురు నేతలు విజ్ఞప్తి చేశారు.

ఏఎస్ఇఎఎన్‌తో భారతదేశ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తూ, 2025లో ఏఎస్ఇఎఎన్ కేంద్రీకరణ అలాగే మలేషియా ఏఎస్ఇఎఎన్ చైర్మన్‌షిప్ పొందే విషయంగా భారతదేశం అందిస్తున్న సంపూర్ణ మద్దతును మలేషియా ప్రశంసించింది. ఇప్పటికే ఉన్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకునే దిశగా ఏఎస్ఇఎఎన్ నేతృత్వంలోని యంత్రాంగాల ద్వారా ఏఎస్ఇఎఎన్, భారతదేశం మధ్య మరిన్ని ప్రయత్నాలను మలేషియా స్వాగతించింది.

యుఎన్ఎస్‌సి, యుఎన్‌హెచ్ఆర్సి మరియు ఇతర బహుపాక్షిక వేదికలతో సహా ఐక్యరాజ్యసమితిలో సహకారం, సమన్వయాన్ని బలోపేతం చేసుకోవడానికి ఇద్దరు ప్రధానులు అంగీకరించారు. శాంతి, అభివృద్ధి సాధన కోసం తప్పనిసరిగా నిబంధనల ఆధారిత అంతర్జాతీయ వ్యవస్థకు కట్టుబడి ఉండుటను ఇరువురు దేశాధినేతలు సమర్థించారు.

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా అంతర్జాతీయ సంస్థలలో మరింత ప్రాతినిధ్యం కోసం, సమకాలీన వాస్తవాలను ప్రతిబింబించే బహుపాక్షికతను మెరుగుపరచడానికి కలిసి పని చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. శాశ్వత, అశాశ్వత వర్గాలలో యుఎన్ఎస్‌సి విస్తరణ సహా అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యాన్ని పెంచడంపై దృష్టి సారించి కౌన్సిల్ సభ్యత్వాన్ని బలోపేతం చేయడం ప్రస్తుత ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో మరింత ప్రభావవంతంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. సంస్కరించబడిన ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం కోసం మలేషియా మద్దతును భారతదేశం అత్యంత అభినందించింది.

తనకు, తమ ప్రతినిధుల బృందానికి అపూర్వ ఆదరణ, ఆతిథ్యం అందించినందుకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం భారత ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే త్వరలోనే తమ దేశంలో పర్యటించాలంటూ ప్రధాని మోదీని ఆయన ఆహ్వానించారు

రాజన్న ఆలయంలో ఏసీబీ సోదాలు

-అవినీతి అక్రమాలపై ఫిర్యాదులతో ఆకస్మిక తనిఖీలు

-సరుకుల శాంపిళ్ల సేకరించిన అధికారులు

-వివ రాలు వెల్లడించిన ఏసీపీ డీఎస్పీ రమణమూర్తి

వేములవాడ, ఆగస్టు 22 : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా సోదాలు చెపట్టారు. దేవస్థానంలోని ప్రధాన విభాగాలలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులతో గురువారం ఏసీబీ అధికారులు వివిధ శాఖల అధికారులతో కలిసి రాజన్న ఆలయానికి చేరుకున్నారు. ఏసీబీ కరీంనగర్ రేంజ్ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలలో గోదాము విభాగంలోని సరుకుల శాంపిళ్లను సేకరించారు. అలాగే ప్రసాదాల తయారీ లోనూ వినియోగిస్తున్న సరుకుల శాంపిళ్లను తీసుకున్నారు. అలాగే తూనికలు, కొలతలు, ఆహార భద్రత, ఆడిట్ శాఖలకు చెందిన అధికారులు వివిధ అంశాలపై సమగ్ర విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి మాట్లాడుతూ రాజన్న ఆలయంలోని పలు విభాగా ల లో అవినీతి అక్రమాలు జరుగుతు న్నాయనే ఫిర్యాదుల వెరకు దాడులు జరిపామని తెలిపారు. తూనికలు కొల తలు, ఫుడ్ సేఫ్టీ, ఆడిట్ అధికారులతో కలిసి విచారణ చేపడుతున్నామని వివరించారు. తనిఖీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు- స్పష్టం చేశారు.

అధైర్య పడద్దు.. అండగా ఉంటాం : చంద్రబాబు

విశాఖపట్నం ఆగస్టు 28 : ఫార్మా రియాక్టర్ ప్రమాదంలో గాయపడిన వారికి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. మీరు ధైర్యంగా ఉండండి మేము అండగా ఉదాం అంటూ వారిని ఓదార్చారు. గురువారం నగరానికి చేరుకున్న ముఖ్యమంత్రి తిన్నగా వెంకోజి పాలెం మెడి కవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శతకాత్రులను పరామర్శించారు. పేరుపేరునా అందరి దగ్గరికి వెళ్లి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.

ప్రమాద ఘటనపై ఆరా తీశారు. అనంతరం కుటుంబ సభ్యులను కూడా ఓదాచారు. మీరు ధైర్యంగా ఉండండి వారికి మెరుగైన సేవలు అందుతున్నాయి. క్షేమంగా ఇంటికి చేరుకుంటారు. అని భరోసా కల్పించారు. ఈ ప్రమాదంపై తాను బుధవారం నుంచి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిసున్నానని తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కాగా ఈ ప్రమాదంలో గాయపడిన వారికి 50 లక్షల రూపాయలు స్వల్పంగా గాయపడిన వారికి 25 లక్ష రూపాయలు అందజేయనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు.

భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అక్కడ నుంచి కేజీహెచ్ కు ముఖ్యమంత్రి ప్రయాణమయ్యారు. ఆ తర్వాత ఆయన సంఘటన జరిగిన రాంబిల్లి మండలం ఫార్మా ఫ్యాక్టరీని కూడా పరిశీలించనున్నారు.

అంతకుముందు నగరానికి చేరుకున్న చంద్రబాబుకు ఘన స్వాగతం లభించింది వల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్సీ చిరంజీవి రావు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ తదితరులు ఆయనకి ఘనంగా స్వాగతం పలికారు.

విద్యార్థులతో చంద్రబాబు

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్నంలో కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురైన చిన్నారులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. గురువారం నగరానికి వచ్చిన ఆయన కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల బంధువులతో కూడా ఆయన మాట్లాడారు.

జన్ పోషణ్ కేంద్రాలుగా మారిన 60 చౌక డిపోలు..

పైలట్ ని ప్రారంభించిన ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 22 :కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, కొత్త, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ వెంకటేష్ జోషి 60 చౌక ధరల దుకాణాలను జన్ పోషణ్ కేంద్రాలుగా మారుస్తూ పైలట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఫ్‌పిఎస్ సహాయ్ అప్లికేషన్, మేరా రేషన్ యాప్ 2.0, క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, క్వాలిటీ మాన్యువల్ హ్యాండ్‌బుక్, కాంట్రాక్ట్ మాన్యువల్ ఎఫ్‌సిఐ, ఎన్ఏబిఎల్ అక్రిడిటేషన్‌లను పొందిన 3 లేబొరేటరీలను కూడా ఆయన ఈరోజు ఇక్కడ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ, ప్రారంభించిన మొత్తం 6 కార్యక్రమాలు ఆహార భద్రత, పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని, పారదర్శకతను తీసుకురావడం, ఖచ్చితమైన నాణ్యత నియంత్రణ, పోషకాహార లోపాన్ని అరికట్టడం, వ్యవస్థలో లీకేజీలను అరికట్టడం కూడా జరుగుతుందని అన్నారు.

గుజరాత్, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్‌లోని 60 చౌక ధరల దుకాణాలను ప్రయోగాత్మకంగా జన్ పోషణ్ కేంద్రాలుగా మార్చుతున్న సందర్భంగా శ్రీ జోషి మాట్లాడుతూ, భారతదేశం అంతటా ఉన్న చౌక ధరల దుకాణం (ఎఫ్పిఎస్) డీలర్ల డిమాండ్‌కు జన్ పోషణ్ కేంద్రం పరిష్కారాన్ని అందిస్తుంది. వారి ఆదాయ స్థాయిని పెంచడానికి ఉపకరిస్తుందన్నారు. ఈ కేంద్రాలు వినియోగదారులకు విభిన్న శ్రేణి పోషకాహారంతో కూడిన ఆహార పదార్థాలను అందిస్తాయి. అలాగే ఎఫ్పిఎస్ డీలర్‌కు అదనపు ఆదాయ వనరులను అందిస్తాయి. కేంద్ర ప్రభుత్వం మొదటి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన జన్ పోషణ్ కేంద్రంలో పోషకాహారం కేటగిరీ కింద 50 శాతం ఉత్పత్తులను విక్రయించేందుకు, మిగిలినవి ఇతర గృహోపకరణాలను ఉంచడానికి సదుపాయాన్ని కలిగి ఉంటాయి. కేంద్ర మంత్రి చౌక ధరల దుకాణాల డీలర్లతో కూడా మాట్లాడారు.

గౌరవ ప్రధాన మంత్రి మార్గదర్శకత్వంలో దేశం వికసిత భారత్ 2047 లక్ష్యం దిశగా చైతన్యవంతంగా ముందుకు సాగుతుందని శ్రీ జోషి అన్నారు. కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ చేపట్టిన కార్యక్రమాలు అటువంటి పరివర్తనకు ఉత్ప్రేరకంగా పనిచేస్తాయని, దేశంలో ఆహార భద్రత పరిధిని పెంచేందుకు దాదాపు రూ. 12 లక్షల కోట్ల ఆర్థిక వ్యయంతో ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పీఎంజికేవై)ని మరో ఐదేళ్ల పాటు పొడిగించారని ఆయన వివరించారు. వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్ ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎలాంటి అంతరాయాల్లేకుండా లావాదేవీలను సులభతరం చేస్తోందన్నారు.

డిజిటలైజేషన్‌లో శాఖ చురుకైన ప్రయత్నాల ఫలితంగా లబ్ధిదారులకు వినియోగదారు కేంద్రీకృత సేవలు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. మేరా రేషన్ యాప్ 2.0, క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, క్వాలిటీ మాన్యువల్, కాంట్రాక్ట్ మాన్యువల్, ఎఫ్‌పిఎస్ సహాయ్ అప్లికేషన్, ఎన్ఏబిఎల్ అక్రిడిటేషన్ ఆఫ్ లాబొరేటరీస్ ప్రారంభించడం డిజిటలైజేషన్ ప్రయత్నాలకు మరింత ఊపునిస్తుందని తెలిపారు. ప్రజాపంపిణీ

మాట తప్పిందెవరు..రాజీనామా చేయాల్సిందెవరు..

–రుణమాఫీ పూర్తి కాలేదు
–మాట తప్పిన సీఎం రేవంత్..
–ఇప్పుడు ఎవరు రాజీనామా చేయాలి
–మంత్రులంతా తలో మాట చెబుతున్నారు
–ఇంకా 54 శాతం రుణమాఫీ కావాలి
–దేవుళ్లపై ఒట్టేసి మోసం చేయొద్దు
–ప్రాయచ్చిత్తం చేసుకోండి
–ప్రభుత్వానికి సూచించిన హరీశ్‌రావు

యాదాద్రి,ఆగష్టు 22 : రుణమాఫీ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రుణమాఫీ పేరుతో రైతులనే కాదు.. దేవుళ్లను కూడా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి చెప్పారు. మంత్రులేమో తలో మాటా మాట్లాడుతున్నారని అన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని

గురువారం దర్శనం చేసుకున్న అనంతరం పార్టీ నాయకులతో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇంకా 17 లక్షల మందికి మాఫీ చేయాల్సి ఉందని మంత్రి ఉత్తమ్ అన్నారన్నారు. రుణమాఫీ పూర్తికాలేదని పొంగులేటి అంటున్నారని చెప్పారు. రుణమాఫీకి మరో 12 వేల కోట్లు ఇంకా ఇవ్వాలని అంటున్నారని వెల్లడించారు.

మంత్రులది తలోమాట..

రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేయాలని మంత్రి తుమ్మల చెప్పారు. ఇప్పటివరకు 22 లక్షల మందికి రూ.17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశామన్నారు. తుమ్మల లెక్కల ప్రకారం 42 లక్షల మంది రైతులకుగాను 22 లక్షల మందికే మాఫీ అయ్యింది. అంటే ఇప్పటివరకు 45శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. ఇంకా 54 శాతం మంది రైతులకు మాఫీ డబ్బు బ్యాంకుల్లో జమచేయాలి. మరి మంత్రుల లెక్కల ప్రకారం రాజీనామా ఎవరు చేయాలి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి నీతి, నిజాయితీ ఉంటే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రాయచ్చిత్తం చేసుకోండి..

ఏ దేవుళ్లపై ఒట్లు పెట్టారో ఆ దేవుళ్ల వద్దకు వెళ్లి రేవంత్ రెడ్డి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని హరీశ్?రావు అన్నారు. తాను తెలంగాణ కోసం మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని చెప్పారు. పాలకుడు పాపం చేస్తే ప్రజలకు అరిష్టం అని బ్రాహ్మణ ఉత్తములు చెప్పారు. అందుకే ప్రజలకు అరిష్టం కలుగకుండా పాపం చేసిన సీఎంను క్షమించాలని మొక్కుకున్నా. ప్రజలను రక్షించాలని యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని వేడుకున్నానని చెప్పారు. రైతులందరికి రుణమాఫీ, పంటల బోనస్ ఇచ్చేంత వరకూ పోరాడే శక్తిని ఇవ్వాలని వేడుకున్నానన్నారు.

అదానీపై కాంగ్రెస్ భగ్గు.. హైదరాబాద్‌లో ర్యాలీ..

–ఈడీ కార్యాలయం వద్ద ధర్నా
–సెబీ చైర్ పర్సన్ మాధబీ పురీ బచ్ రాజీనామా చేయాలని డిమాండ్
–ఈ వ్యవహారంపై జెపిసి వేయాలని పట్టు

హైదరాబాద్, ఆగష్టు 22 :అదానీ వ్యవహారంపై ఈడీ కార్యాలయం వద్ద తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు. తొలుత హైదరాబాద్‌లోని గన్‌పార్కు వద్ద కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు.

అక్కడి నుంచి ఈడీ కార్యాలయానికి ర్యాలీగా వచ్చారు. అక్కడే నిరసన కొనసాగించారు. ఈ ఆందోళనలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎంపీలు మల్లురవి, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వివేక్ వెంకట స్వామి, జయవీర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాగా, సెబీ చీఫ్ మాధబీ పురీ బచ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై జేపీసీ దర్యాప్తు చేపట్టాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. సెబీ నిబంధనలు ఉల్లంఘించినట్లు మాధబీపై ఇటీవల హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసింది. దీంతో పాటు అదానీ సంస్థలపైనా ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. దీంతో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈడీ కార్యాలయాల వద్ద నేతలు ఆందోళనకు దిగారు. దీనిలో భాగంగానే తెలంగాణలో కూడా కాంగ్రెస్ ధర్నా చేపట్టింది.

ఇన్వెస్కో అసెట్ మేనేజ్ మెంట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, ఇన్వెస్కో ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్లలో వాటాల సమీకరణకు అమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 22 :ప్రతిపాదిత వాటాల సమీకరణ ప్రకారం– ఇన్వెస్కో అసెట్ మేనేజ్ మెంట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (ఇన్వెస్కో ఎ.ఎం.సి) అలాగే, ఇన్వెస్కో ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్ (ఇన్వెస్కో ట్రస్టీ) లలో ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్ లిమిటెడ్ (ఐఐహెచ్ఎల్) ఒక్కొక్క దానిలో 60 శాతం చొప్పున వాటాలను తీసుకుంటున్నది. ఐఐహెచ్ఎల్ఈ పెట్టుబడిని తన పూర్తి యాజమాన్యంలోని, తన నియంత్రణలోగల సబ్సిడరీ కంపెనీ ఐఐహెచ్ ఎల్ ?ఎ.ఎం.సి హోల్డింగ్స్ లిమిటెడ్ ద్వారా సమీకరిస్తుంది. ప్రతిపాదిత కాంబినేషన్ కోసమే దీనిని ఏర్పాటు చేశారు.

ఐఐహెచ్ఎల్ గ్లోబల్ బిజినెస్ లైసెన్స్ (కేటగిరి 1) లైసెన్సీ కంపెనీ. దీనిని రిపబ్లిక్ ఆఫ్ మారిషస్ దేశంలో ఏర్పాటు చేశారు. ఐఐహెచ్ ఎల్ ప్రధాన కార్యకలాపాలు– ఇన్వెస్ట్మెంట్ హోల్డింగ్. అందువల్ల వివిధ రంగాలకు చెందిన పలు కంపెనీల షేర్లను ఐఐహెచ్ ఎల్ కలిగి ఉంది.

ఇన్వెస్కో ట్రస్టీ ,ఒక ట్రస్టీ కంపెనీ కాగా, ఇన్వెస్కో ఎ.ఎం.సి అనేది అసెట్ మేనేజ్ మెంట్ కంపెనీ. ఇవి ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ నకు చెందినవి. వీటికి సెబి (మ్యూచువల్ ఫండ్స్) రెగ్యులేషన్1996 నిబంధనల కింద సెబి అనుమతి అవసరం. ఇన్వెస్కో ఎ.ఎం.సి అనేది సెబి (పోర్టుఫోలియో మేనేజర్స్) రెగ్యులేషన్ , 2020 కింద పోర్టుఫోలియో మేనేజర్ గా రిజిస్టర్ అయింది.పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని సీసీఐ విడుదల చేయనున్నది.

కాంగ్రెస్ ప్రభుత్వం పతనం మొదలైంది : నిరంజన్ రెడ్డి

వనపర్తి : రైతులను రోడ్లపైకి తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనం మొదలైందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి(ఔతితీజీనితీజీని ఖీవటటఎ) అన్నారు. ఆంక్షలు లేకుండా రుణమాఫీ(ఒనీజీని లిజీతిలవతీ) చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చేపట్టిన రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు నేడు గుర్తిస్తున్నారని చెప్పారు.

రుణమాఫీతో రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. తప్పుడు లెక్కలతో రుణమాఫీ చేయకుండా మాయ చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తీసుకున్న రుణాలు, చేసిన మాఫీకి, ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు ఎలాంటి పొంతన లేదని మండిపడ్డారు. కేసీఆర్‌ను నమ్మినంత వరకు రాష్ట్రంలో రైతులకు ఏ కష్టం రాలేదు. కాంగ్రెస్ మాటలతో ప్రజలు నిండా మునిగారన్నారు. రైతులే రుణమాఫీ మాట మారుస్తున్న రేవంత్‌రెడ్డి సర్కారు వెడలు వంచుతారన్నారు. రైతుల ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

శిలీంధ్ర వ్యాధులను ఎదుర్కోవడంలో సమర్థవంతమైన డ్రగ్ డెలివరీ పద్ధతి

న్యూఢిల్లీ, ఆగష్టు 22 :దీర్ఘకాలం పాటు అస్తమా (ఉబ్బసం), సిస్టిక్ ఫైబ్రోసిస్ లేదా ఇతర శ్వాసకోస వ్యాధులు, హెచ్ఐవి, క్యాన్సర్ వంటి వ్యాధుల కోసం ఔషధాలు వాడేవారు లేదా కార్టికోస్టెరాయిడ్ మందులను ఎక్కువ కాలం వాడిన రోగులకు ఔషధాన్ని ఇచ్చేందుకు ఒక కొత్త పద్ధతిని కనుగొన్నారు. ఔషధాలను నానోపార్టికల్స్ రూపంలో ఇచ్చినట్ల యితే, రోగుల శరీరాల్లోకి వ్యాధికారక ప్రాంతానికి మాత్రమే వెళతాయి. పాలిమరిక్ నానోపార్టికల్స్ వాడకం ఔషధ వంపిణీలో అత్యంత అధునాతన పద్ధతి. ప్రస్తుతం ఉపయోగించే అజోల్ మందులు ఫంగల్ పొరపై దాడి చేసి శిలీంధ్రాలను నాశనం చేస్తాయి. ఏదేమైనా, ఇప్పటికే ఉన్న శిలీంధ్ర నాశని మందులకు నిరోధకత ఆందోళన కలిగిస్తున్న అంశం. అందువల్ల ఔషధాన్ని ఇవ్వడంలో మెరుగైన పద్ధతులు అవసరం. తద్వారా వ్యాధుల చికిత్సకు మందులు ప్రభావవంతంగా పనిచేస్తాయి. సైన్స్, టెక్నాలజీ విభాగానికి చెందిన స్వయంప్రతిపత్తి సంస్థ, అగార్కర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తల బృందం పాలిమరిక్ నానోపార్టికల్స్ కలిగిన కైటిన్ సంశ్లేషణ శిలీంధ్ర నాశిని 'నిక్కోమైసిన్' ని అభివృద్ధి చేశారు. ఇందుకోసం స్ట్రెప్టోమైసిస్ తరహా బాక్టీరియాని ఉపయోగించారు. కైటిన్ అనేది శిలీంధ్ర కణ గోడల యొక్క ప్రధాన భాగం. ఇది మానవ శరీరంలో లేదు. ఆస్పెర్జిల్లస్ ఫ్లేవస్, ఆస్పెర్జిల్లస్ ఫ్యూమిగటస్ అనే శిలీంధ్రాల వల్ల కలిగే ఆస్పెర్గిలోసిస్ అనే శిలీంధ్ర వ్యాధులకు వ్యతిరేకంగా ఈ నానోపార్టికల్స్ ఔషధం ప్రభావవంతంగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అభివృద్ధి చేసిన నానో ఫార్ములేషన్ సైటోటాక్సిక్, హీమోలైటిక్ వంటి ప్రతికూల ప్రభావాలు లేవని నిర్ధారణ అయింది. వల్మనరీ ఆస్పెర్జిల్లోసిస్ వ్యాధికి వ్యతిరేకంగా నానో పద్ధతిలో అభివృద్ధి చేసిన ఈ విధానం పట్ల ఎఆర్ఐ బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. శాస్త్రవేత్త డాక్టర్ వందనా ఘోర్మాడే, పీహెచ్‌డీ విద్యార్థి కమల్ మాయట్టు నేతృత్వంలో జరిగిన ఈ పరిశోధన జర్మనీకి చెందిన జర్నల్ ఫర్ నేచర్ రీసెర్చిలో ప్రచురితమైంది. ఇటువంటి యాంటీ ఫంగల్ నానో ఫార్ములేషన్ల పరిధిని మరింత విస్తరించాలని, భవిష్యత్తులో వాణిజ్య కోణంలో ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యానికి అవకాశం ఉంటుందని బృందం ఆశాభావం వ్యక్తం చేసింది.

ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్లు నిజమైన ఎగవేతపై దృష్టి పెట్టాలి: సీబీఐసీ చైర్మన్

న్యూఢిల్లీ, ఆగష్టు 22 :దిల్లీలో రాష్ట్ర, కేంద్ర జీఎస్టీ ఎన్ ఫోర్స్ మెంట్ అధిపతుల జాతీయ సదస్సు రెండో ఎడిషన్ నేడు జరిగింది. ఈ సదస్సుకు ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన రెవెన్యూ విభాగం కార్యదర్శి శ్రీ సంజయ్ మల్హోత్రా అధ్యక్షత వహించారు. నకిలీ రిజిస్ట్రేషన్లను గుర్తించి నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కసరత్తును చేపట్టిన నేపథ్యంలో ఈ జాతీయ సదస్సు ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ సదస్సులో రెవెన్యూ శాఖ, సీబీఐసీ ఉన్నత అధికారులు.. వాణిజ్య పన్నుల కమిషనర్లు, రాష్ట్రాల జీఎస్టీ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగాల అధిపతులు, జీఎస్టీఎన్ సీఈవో, అధికారులు పాల్గొన్నారు. ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ), ఎన్ ఫోర్స్ మెంట్, (ఈడీ), రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) విభాగాలు, ఆర్థిక నిఘా విభాగం (ఎఫ్ఐయూ–ఐఎన్డీ), కేంద్ర ఆర్థిక వ్యవహారాల నిఘా విభాగం (సీఈఐబీ) వంటి ఎన్‌ఫోర్స్ మెంట్, నిఘా సంబంధిత అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రెవెన్యూ కార్యదర్శి మాట్లాడుతూ ఎన్‌ఫోర్స్ మెంట్ చర్యలు, సులభతర వాణిజ్యం మధ్య సమతూకం పాటించాల్సిన అవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ ప్రత్యేక కసరత్తు (స్పెషల్ డ్రైవ్) సందర్భంగా నకిలీ రిజిస్ట్రేషన్లపై కేంద్ర, రాష్ట్ర జీఎస్టీ సంస్థలు దృష్టి సారించాలని, నకిలీ ఐటీసీ సూత్రధారులు, లబ్దిదారులను గుర్తించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. తద్వారా వీటిని నిరోధించేందుకు అవసరమైన కఠినమైన చర్యలు తీసుకోవచ్చన్నారు. జీఎస్‌టీఆర్ –1ఏ వంటి జీఎస్టీ రిటర్నులలో ఇటీవల అమలు చేసిన మార్పులు జీఎస్టీ ఎగవేతను ఒక క్రమపద్ధతిలో ఎదుర్కొనేందుకు మరింత ఉపయోగపడతాయని మల్హోత్రా అన్నారు.

సదస్సు జరుగుతున్న సందర్భం గురించి కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు(సీబీఐసీ) చైర్మన్ శ్రీ సంజయ్ అగర్వాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా.. ఈ సదస్సు మొదటి ఎడిషన్‌లో జరిగిన చర్చను గుర్తుచేస్తూ, జీఎస్టీ వ్యవస్థ పవిత్రతను పరిరక్షించడానికి ఎన్‌ఫోర్స్ మెంట్ సంస్థలు ఎగవేతదారుల కంటే ముందుండాల్సిన అవసరం ఉందన్నారు. జీఎస్టీపై వివరణలు ఇవ్వడం, రోజువారీ చేసే పనుల కంటే నిజమైన ఎగవేతపై దృష్టి పెట్టాలని ఆయన ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్లకు సూచించారు.

రెవెన్యూ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ వివేక్ అగర్వాల్ స్వాగతోపన్యాసాన్ని ఇచ్చారు. సదస్సులో పాల్గొంటున్న అధికారులు వివిధ రంగాల్లో ప్రత్యేకంగా ఉండే ఎన్‌ఫోర్స్ మెంట్ సమస్యలు, ఎన్‌ఫోర్స్ మెంట్‌లో ఎదురవుతున్న సమస్యలు, ఎగవేతను పరిష్కరించే పద్ధతులపై చర్చించడం ద్వారా అందరూ ప్రయోజనం పొందొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. సదస్సులో చేపట్టిన చర్చల ఉద్దేశాన్ని సాధించడానికి... గుర్తించిన చర్యలపై అనుసరణ (ఫాలో అప్)కు సంబంధించిన ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.

ఈ సదస్సులో జీఎస్టీ సంస్థలు వివిధ రకాల ప్రజెంటేషన్లు ఇచ్చాయి. 2024 మార్చిలో జరిగిన మొదటి సదస్సులో గుర్తించిన చర్యల నివేదికను ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ చర్యలు పూర్తయ్యేలా చూడటంలో తమ కార్యాచరణను కొనసాగించాలని సంస్థలకు సూచించారు. 2024 ఆగస్టు 16న నకిలీ రిజిస్ట్రేషన్లపై ప్రారంభించిన 2 నెలల స్పెషల్ డ్రైవ్ వివరాలను వారికి తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో ఈ డ్రైవ్ ను చేపట్టారు. గుర్తించిన కొన్ని ప్రాణాణికతల ఆధారంగా.. తనిఖీ, తదువరి విచారణ కోసం సుమారు 59,000 సంభావ్య నకిలీ సంస్థలను గుర్తించారు. సులభతర వ్యాపారానికి ఇబ్బంది కలగకుండా, ఎగవేత సమస్యను పరిష్కరించడానికి తీసుకొచ్చిన వివిధ సాంకేతికలపై జీఎస్టీఎన్ సీఈఓ ప్రజెంటేషన్ ఇచ్చారు.

2020 నుంచి ఇప్పటి వరకు రూ. 1,20,000 కోట్ల నకిలీ ఐటీసీ ఎగవేతను డీజీజీఐ గుర్తించిందని.. సూత్రధారులను గుర్తించడం, పట్టుకోవడం, దేశవ్యాప్తంగా కార్యకలాపాలు సాగిస్తున్న సిండికేట్లను దెబ్బతీయడంపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇలాంటి 170 మంది సూత్రధారులను ఇప్పటికే పట్టుకున్నట్లు డీజీజీఐ డీజీ తన ప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు. సులభతరంగా వ్యాపారం ఉండేలా చూసుకుంటూ.. కార్యాచరణలో ఏకరూపతను తీసుకురావడానికి, సాధించటానికి జారీ చేసిన కొన్ని ఉత్తమ పద్ధతులు/ మార్గదర్శకాల గురించి కూడా చర్చించారు.

తమ రాష్ట్రంలో అమలు చేస్తున్న జీఎస్టీ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహణ వ్యవస్థ(జెమ్స్)ను మహారాష్ట్ర జీఎస్టీ కమిషనర్ ప్రదర్శించారు. ఈ వ్యవస్థ ద్వారా ఎన్‌ఫోర్స్ మెంట్ చర్యలను ట్రాక్ చేయటానికి వీలవుతుంది. దీనివల్ల ప్రక్రియలో పారదర్శకత వచ్చి, సహేతుకమైన సమయంలో జీఎస్టీ డిమాండ్లు పరిష్కారం అవుతాయి. తద్వారా ఎగవేసిన పన్నులను తిరిగి పొందేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది.

ఏపీఎంసీ ఖాతాల దుర్వినియోగం, ఫిన్‌టెక్ కంపెనీలు, రహస్య అనుమతులు, ఆర్థిక రంగంలో సమస్యలు.. క్రిప్టోలు, ఎన్ఎఫ్‌టీలు, టీడీఆర్‌లు వంటి అభివృద్ధి చెందుతున్న సేవారంగం ఉత్పత్తులపై పన్ను విధించడం తదితర అంశాలపై డీజీజీఐ/సీబీఐసీ జోనల్ యూనిట్లు వివిధ కేస్ స్టడీలను ప్రదర్శించాయి.

గుజరాత్ చీఫ్ కమిషనర్ ట్యాక్స్(సీసీటీ) మానవ వనరుల సరఫరాకు సంబంధించి గుర్తించిన ఎగవేత విధానాలపై చర్చించారు. వాటిపై ఎలా ముందుకెళ్లాలో సూచించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన అధికారులు రియల్ ఎస్టేట్ రంగంలో ఎన్‌ఫోర్స్ మెంట్ కేసుల గురించి చర్చించారు. కర్ణాటక ఎన్‌జీఎస్టీ అధికారులు.. ఎగవేతదారులను మెరుగ్గా గుర్తించేందుకు ఇంటర్ డిపార్ట్ మెంట్ డేటాను ఉపయోగించుకోవడంలో వారి అనుభవాన్ని పంచుకున్నారు. రాజస్థాన్ సీసీటీ వివిధ ఎన్‌ఫోర్స్ మెంట్ కేసుల అధ్యయన వివరాలను తెలియజేశారు. బిల్లు వ్యాపారాలపై రాష్ట్రవ్యాప్త ఆకస్మిక దాడులు, క్షేత్రస్థాయి సర్వేల(స్ట్రీట్ సర్వే) నిర్వహణ, కొత్త నమోదుదారులకు స్నేహపూర్వక స్వాగత లేఖలను పంపడం ద్వారా నకిలీ నమోదుదారులను గుర్తించే ప్రత్యేక ప్రక్రియ వివరాలను తమిళనాడు సీసీటీ వివరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని అన్ని ఎన్‌ఫోర్స్ మెంట్ యూనిట్లకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేసేలా నేషనల్ రిజిస్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్ మెంట్ యాక్షన్స్ ను రూపొందించాల్సిన అవసరాన్ని పలువురు దృష్టికి తెచ్చారు. రాజస్థాన్ నిర్వహించిన 'సంవాద్' సెషన్లు, తమిళనాడు నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వే ఫలితాల నేపథ్యంలో రెవెన్యూ కార్యదర్శి మాట్లాడుతూ.. వాణిజ్య, వ్యాపార సంస్థలతో నిరంతరం అనుసంధానమై ఉండటం వల్ల బలవంతమైన ఎన్‌ఫోర్స్ మెంట్ చర్యల అవసరాన్ని తగ్గించొచ్చని, నిబంధనలకు లోబడి ఇబ్బందులు లేకుండా సంస్థలు పనిచేయటం వంటి లక్ష్యాలను సాధించొచ్చు అని అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జీఎస్టీ అధికారుల మధ్య అనుభవాలను పరస్పరం పంచుకునేందుకూ, విజ్ఞాన బదిలీకి ఈ సదస్సు ఒక సమర్థవంతమైన వేదికను అందించింది.

ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లుపై సలహాలివ్వండి.. కలెక్టర్ కోయ శ్రీహర్ష

కరీంనగర్, ఆగష్టు 22 : భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు, సూచనలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, డీసీపీ ఎం.చేతనతో కలిసి రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, విద్యావేత్తలు, న్యాయ వాదులు నిపుణులతో నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. నూతన ఆర్ఓఆర్ చట్టం– 2024 ముసాయిదా బిల్లులో

పేర్కొన్న అంశాలు, ఈ బిల్లు తీసుకురావడంలో గల ఉద్దేశం అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ లాల్ వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ? భూ సమస్యల పరిష్కారం కోసం నూతన ఆర్ఓఆర్ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన ఆర్ఓఆర్ 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందన్నారు. నూతన చట్టం రూపకల్పనలో విస్తృతంగా ప్రజలను భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండేలా ముసాయిదా బిల్లుపై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు (ఠ–టైర్డ్, సర్వీస్) తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు. నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు, సూచనలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా 2, 3 రోజుల్లో కలెక్టరేట్ కార్యాలయానికి అందిస్తే, వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం సీసీఎల్ఏకు అందజేస్తామన్నారు.

చర్చలో పాల్గొన్న ఠ–టైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు సుదర్శన్, శంకరయ్య, న్యాయవాదులు శశి భూషణ్ సాయిల్ రెడ్డి, టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్ తమ సూచనలు, సలహాలు తెలిపారు. గ్రామంలోని ఆబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, సాధా బైనమా భూముల రిజిస్ట్రేషన్ రుసుం వసూలు చేయాలని, పోజిషన్ కాలం ఉండాలని, అప్పిలేట్ అథారిటీ అర్డీఓ స్థాయిలో ఉండాలన్నారు. పెద్దపల్లి తహసీల్దార్ రాజ్‌కుమార్ నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై పలు సూచనలు చేశారు. 1971లో ఆర్ఓఆర్ చట్టం తెస్తే 1989లో రూల్స్ అందించారని, 2020 ఆర్ఓఆర్ చట్టానికి ఇప్పటి వరకు రూల్స్ తయారు చేయలేదని, నూతన ఆర్ఓఆర్ చట్టం 2024 అమలు చేసిన నెలరోజుల లోపల రూల్స్ రూపొందించాలని తెలిపారు. నూతన ఆర్ఓఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండేలా చర్యలు తీసుకొవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ– జిల్లా స్థాయిలోనే ఉండేలా చూడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, తహసీల్దార్ లు, నిపుణులు, న్యాయ వాదులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆర్ఐఎన్ఎల్ లో రెండు రోజుల పాటు సాగే హిందీ జాతీయ చర్చాగోష్ఠి ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగష్టు 22 :"హిందీ పార్లమెంటరీ కమిటీ అత్యంత తాజా ప్రశ్నావళి, మూడు నెలల పురోగతి నివేదిక" విషయంపై రెండు రోజుల పాటు సాగే జాతీయ స్థాయి హిందీ చర్చాగోష్ఠి ఆర్ఐఎన్ఎల్ లో ప్రారంభమైంది. విశాఖపట్నం స్టీల్ ప్లాంటుకు కార్పొరేట్ రూపం– ఆర్ఐఎన్ఎల్. హెచ్ పిసిఎల్ కూడా ఈ చర్చాగోష్ఠి నిర్వహణలో పాలుపంచుకొంటోంది. విశాఖపట్నం లోని నగర్ రాజభాషా కార్యాన్వయన్ సమితి (అండర్ టేకింగ్– టిఒఎల్ఐసి) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది.

ఈ రెండు రోజుల హిందీ జాతీయ స్థాయి చర్చాగోష్ఠిని ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ (పర్సనల్) డాక్టర్ సురేశ్ చంద్ర పాండే ఈ రోజు విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలోని సెంటర్ ఫర్ హెచ్ఆర్ డీ –నాగార్జున లో ప్రారంభించారు.

ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ (సిబ్బంది వ్యవహారాలు) డాక్టర్ సురేశ్ చంద్ర పాండే మాట్లాడుతూ, హిందీ భాషను ప్రభావవంతంగా అమలుపరచడాన్ని సమర్థించడానికి ఆర్ఐఎన్ఎల్ ఎప్పుడూ ముందు వరుసలో నిలబడుతుందన్నారు. స్థానికంగా టిఒఎల్ఐసి సభ్యత్వ కార్యాలయాల అండతో అనేక కార్యక్రమాలను నిర్వహించిందని ఆయన అన్నారు.

ఆర్ఐఎన్ఎల్, టిఒఎల్ఐసిలు నిర్వహిస్తున్నటువంటి ఉపయోగకరమైన కార్యక్రమాల గురించి డాక్టర్ సురేశ్ చంద్ర పాండే మరిన్ని వివరాలు తెలియజేస్తూ, ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం వైపు నుంచి పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సెమినార్ కు ఆర్ఐఎన్ఎల్, హెచ్ పిసిఎల్ ల సహకరించాయి.

కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హెచ్ పిసిఎల్ జిఎమ్ (ప్రాజెక్టులు) శ్రీ ధర్మ వీర్ హాజరయ్యారు. ఈ తరహాలో ఉపయోగపడే కార్యక్రమాలను ఏర్పాటు చేయడంలో ఆర్ఐఎన్ఎల్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహించడానికి హెచ్ పిసిఎల్ ఎల్లవేళల మద్దతిస్తుందని కూడా ఆయన అన్నారు.

ఈ చర్చాగోష్ఠిలో టిఒఎల్ఐసి సభ్యత్వ కార్యాలయాలకు చెందిన ప్రతినిధులతో పాటు ఉక్కు మంత్రిత్వ శాఖ (ఎమ్ఒఎస్) అధీనంలోని ఎస్ఎఐఎల్, ఎమ్ఒఐఎల్, కెఐఎసిఎల్, ఎమ్ఎస్

రుణ మాఫీపై సీఎంకు కెటిఆర్ సవాల్

-రుణమాఫీ ఎగొట్టేందుకు మీ డ్రామాలు..
-అందరికీ రుణమాఫీ కాకుంటే తొండల్ని వదులుతాం
-మోసం చేశారంటూ దేవుళ్లు కూడా వాపోతున్నారు
-రైతుల కొడుతున్న చావు దప్పులు వినబడుతున్నాయా
-రైతు సమస్యలపై మా పోరుకి ఇది ఆరంభం
-చేవేళ్ల బిఆర్ఎస్ రైతు రుణభేరిలో కెటిఆర్

చేవేళ్ల, ఆగష్టు 22 : రైతు రుణమాఫీ నుంచి సర్కార్ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డికి మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని ఆహ్వానించారు. రుణమాఫీ జరిగిందో లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలి ఎట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

మాది భారత రైతు సమితి కూడా..

బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్సోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని చెప్పుకొచ్చారు.

డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫి చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పారని , రైతుల రుణమాఫి కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని రేవంత్ కు కెటిఆర్ గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుల్ల మీద ఒట్టు పెట్టారని.. చివరకు రైతు రుణమాఫి చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు.

'దేవుళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బడ్జెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు.

చావు డబ్బులు కొడుతున్న రైతులు..

రైతు రుణమాఫీ కాలేదని రైతులందరూ ఇవాళ రేవంత్ రెడ్డి చావు డబ్బు కొడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. కొండారెడ్డిపల్లి రైతుల దగ్గరకు పోదామని తాను సవాల్ చేస్తే.. తన సవాల్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వీకరించలేదు ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫి జరిగిందని రైతులు చెబితే తాను వెంటనే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. రూ. 7,500 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బ్యాంకర్లతో అంటున్నారని.. ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిగా చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. రైతుబంధు కోత పెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు

ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా కేటీఆర్ మాట్లాడారు. 'అసెంబ్లీలో సబితక్క పాపం ఒక్క మాట అనలేదు. ఇంట్లో దోమలు కుడుతున్నాయి.. ఇంటి బయలకు పోతే కుక్కలు కరుస్తున్నాయి అని అసెంబ్లీలో సబితక్క మాట్లాడింది. అక్కలను నమ్ముకుంటే నీ బ్రతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందని సబితమ్మను టార్గెట్ చేశారు రేవంత్. నిండు శాసనసభలో సబితక్కను అవమానించారు.' అని సీఎం రేవంత్ రెడ్డి తీరును తూర్పారబట్టారు.

పోలెండ్ , ఉక్రెయిన్ సందర్శనకు ముందు ప్రధాన మంత్రి జారీ చేసిన ప్రకటన

న్యూఢిల్లీ, ఆగష్టు 22 పోలెండ్, ఉక్రెయిన్ దేశాల అధికారిక పర్యటనను నేను ఈ రోజున మొదలుపెడుతున్నాను.

మన రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తి అవుతున్న తరుణంలో పోలెండును నేను సందర్శించబోతున్నాను. మధ్య ఐరోపాకు చెందిన పోలెండ్ ఒక ప్రముఖ ఆర్థిక భాగస్వామ్య దేశంగా ఉంది.

ప్రజాస్వామ్యం పట్ల, బహుళ త్వవాదం పట్ల మనకున్న పరస్పర నిబద్ధత మన సంబంధాలను దృఢతరమైందిగా రూపొందిస్తున్నది. మన భాగస్వామ్యాన్ని మరింతగా ముందుకు తీసుకుపోవడానికి నా మిత్రుడు, ప్రధాని శ్రీ డోనాల్డ్ టస్క్ తోను, అధ్యక్షుడు శ్రీ ఆండ్రెజ్ డూడాతోనూ సమావేశం అయ్యేందుకు నేను ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. అలాగే, పోలెండ్ లో చైతన్యశీలురైన భారతీయ సంతతి సభ్యులను కూడా నేను కలుస్తాను.

ఉక్రెయిన్ అధ్యక్షుడు శ్రీ వలోడిమిర్ జెలెన్ స్కీ ఆహ్వానం మేరకు ఆ దేశాన్ని సైతం సందర్శించనున్నాను. భారతదేశం ప్రధాన మంత్రి ఒకరు ఉక్రెయిన్ ను సందర్శించడం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సహకారాన్ని బలపరచాలన్న అంశంపైనే కాకుండా, ప్రస్తుత ఉక్రెయిన్ సంఘర్షణకు ఒక శాంతియుత పరిష్కారాన్ని సాధించడంపైన మా మా అభిప్రాయాలను పరస్రం పంచుకోవాలని భావిస్తున్నాను. ఉక్రెయిన్ లో శాంతి స్థాపన దిశగా ఆ దేశాధ్యక్షుడు శ్రీ వ్లాదిమిర్ జెలెన్ స్కీతో ఇంతకు ముందు చేసిన సంభాషణలకు కొనసాగింపుగా చొరవ తీసుకొనేందుకు నాకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఉత్సాహ పడుతున్నాను.

ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం వీలయినంత త్వరగా తిరిగి నెలకొనాలని ఒక స్నేహితుడిగా, ఒక భాగస్వామిగా నేను ఆశిస్తున్నాను.

ఈ సందర్శన రెండు దేశాలతో ఉన్న విస్తృత సంబంధాలకు దోహద పడడంతో పాటు, రాబోయే సంవత్సరాల్లో ప్రబలమైన సంబంధాలకు పునాదిని వేయడంలో సహాయకారి కాగలదన్న నమ్మకం నాకు ఉంది.

అందరికీ రుణమాఫీ అమలు చెయ్యాలి- పువ్వాడ అజయ్



ఖమ్మం, ఆగష్టు 22 :రైతుల కోసం తమ ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమని, ఈ దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడతామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రఘునాధపాలెం మండలం మంచుకొండ ప్రధాన రహదారి వద్ద పార్టీ పిలుపు మేరకు రైతులతో నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. రుణమాఫీ ఆంక్షలు లేకుండా అందరికీ అమలు చేయ్యాలని, లేని పక్షంలో ప్రజలే కాంగ్రెస్ మెడలు వంచుతారన్నారు.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ చిత్తశుద్ధి లేని రుణమాఫీ అని, ఎంత మందికి రుణమాఫీ ఇవ్వాలో శాస్త్రీయంగా లెక్కలు లేకుండా చేశారన్నారు. రైతులు రుణాలు తీసుకుంటే రుణాలపై ఉన్న వడ్డీ చేల్లిస్తేనే రుణమాఫీ అవుతుందని ఇప్పుడు అంటున్నారని మండిపడ్డారు. అనేక సాంకేతిక కారణాలు అని చెప్పుకుంటూ కాలం వెల్లబుచ్చుతున్నారన్నారు. నాడు కేసీఆర్ చేసినప్పుడు లేని సాంకేతిక సమస్యలు ఇప్పుడు ఎలా వస్తున్నాయని ధ్వజమెత్తారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, అడ్డగోలు ఆంక్షలు, అర్థం లేని షరతులతో రైతులను మోసం చేస్తున్నారని పువ్వాడ అజయ్ మండిపడ్డారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు వీరునాయక్, నాయకులు ఆర్జేసి కృష్ణ, బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మద్దినేని వెంకట రమణ, కూరకుల నాగభూషణం, గుత్తా రవి, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, నాగేంద్ల కోటి, మోతరపు శ్రావణి, పగడాల శ్రీ విద్య, కూరాకుల వలరాజు, ధోన్ వాన్ సరస్వతి, దండా జ్యోతి రెడ్డి, కన్నం ప్రసన్న, దానాల శ్రీకాంత్, తోట వీరభద్రం, దేవభక్తిని కిషోర్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు తాజ్ మాజీ కార్పొరేటర్లు మచ్చ నరేందర్, నర్సింహారావు, దడాల రఘు, మండల పార్టీ నాయకులు మాజీ ఆత్మ చైర్మన్ లక్ష్మణ్, పిన్ని కోటేశ్వరరావు, చిన్నబోయిన సైదులు, హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఫరీదాబాద్‌లోని జేసీ బోస్ యూనివర్సిటీ 5వ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఆగష్టు 22 రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము 2024, ఆగస్టు 21న హర్యానాలోని ఫరీదాబాద్‌లో జేసీ బోస్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 5వ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. నేడు ప్రపంచం మొత్తం నాలుగో పారిశ్రామిక విప్లవ యుగంలో ఉందన్నారు. ఈ విప్లవం సవాళ్లను ఎదుర్కోవడానికి, దాని అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి భారతదేశం కూడా సిద్ధంగా ఉందని, ఈ జాతీయ లక్ష్యాన్ని సాధించడంలో, జేసీ బోస్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి సంస్థల పాత్ర చాలా ముఖ్యమైనదని ఆమె తెలిపారు.

ఈ యూనివర్సిటీ గత కొన్నేళ్లుగా అనేక పారిశ్రామిక, విద్యా సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం పట్ల రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. అనేక బహుళజాతి కంపెనీలు విద్యార్థులకు శిక్షణనిచ్చేందుకు ఈ యూనివర్సిటీ క్యాంపస్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా ఏర్పాటు చేశాయి. ఈ ప్రయత్నాలన్నీ సానుకూల ఫలితాలను ఇస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం వల్ల నేడు ప్రగతికి అనేక దారులు తెరుచుకున్నాయని రాష్ట్రపతి అన్నారు. ఉదాహరణకు, మారుమూల ప్రాంతాల్లో ఇంటర్నెట్‌ని యాక్సెస్ చేయడం వల్ల అనేక ఆన్‌లైన్ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి, కానీ సాంకేతికతను సరైన, స్థిరమైన అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాలన్న విషయం మనం గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి చెప్పారు. దాని తప్పుగా వినియోగిస్తే వినాశనానికి దారి తీయవచ్చని హెచ్చరించారు.

యువత నైపుణ్యం, స్వావలంబనను సాధించడంలో జేసీ బోస్ యూనివర్శిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నందుకు రాష్ట్రపతి ప్రశంసించారు. దేశ విదేశాల్లో అనేక రంగాల్లో విశేష కృషి చేస్తున్న పూర్వ విద్యార్థులు ఎందరో ఈ యూనివర్సిటీ వారు ఉండడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థుల సంఘం సహకారం మరింత ప్రభావవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె యూనివర్సిటీ పాలకవర్గానికి సూచించారు.

చెట్లు, మొక్కలకు కూడా కొన్ని భావాలు ఉంటాయని శాస్త్రీయంగా నిరూపించిన జగదీష్ చంద్రబోస్ గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి ఆద్యుడు అయిన జగదీష్ చంద్రబోస్ పేరు ఈ విశ్వవిద్యాలయానికి పెట్టారని రాష్ట్రపతి అన్నారు. అతని విప్లవాత్మక ఆవిష్కరణల వల్ల, వృక్షశాస్త్ర ప్రపంచాన్ని మనం చూసే విధానాన్ని మార్చివేసిందని, విద్యార్థులు ఆయన జీవితాన్ని, రచనలను స్ఫూర్తిగా తీసుకుని టెక్నాలజీ ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావాలని రాష్ట్రపతి కోరారు.

రుణమాఫీపై బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం సరికాదు ఎమ్మెల్యే గండ్ర

వరంగల్, ఆగష్టు 22 : రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారం సరికాదని, 8 నెలల ప్రజాపాలనలో ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ దొంగ ధర్నాలు, దీక్షలు, రాస్తారోకోలు చేస్తుందని, ప్రజలెవరూ మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడారు.

రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం తగదని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన రైతులకు తప్పకుండా రుణమాఫీ చేస్తామని చెప్పారు. పదేళ్లలో ఏనాడూ రైతుల గురించి మాట్లాడని కేటీఆర్ కు రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదని, ధర్నాలు, రాస్తారోకోలు చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేని వారు అధికారం కోల్పోయిన తర్వాత రైతులను ఆందోళనకు గురిచేసి లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు.

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు గుండు సున్నా వేశారని, ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో డబుల్ సున్నాలు వేస్తారని ఎద్దేవా చేశారు. వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి మొత్తం మూడు విడతల్లో ప్రభుత్వం రుణమాఫీ చేసిందని తెలిపారు. చిన్న చిన్న పొరపాట్లతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, అటువంటి రైతుల నుండి ఫిర్యాదు తీసుకుని క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు. త్వరలోనే రైతులందరికీ కూడా రుణమాఫీ కోసం ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కౌన్సులర్లు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలి..

-రైతుల ధర్నాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

వరంగల్, ఆగష్టు 22 :రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షల రుణమాఫీ చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో రుణమాఫీ చేయాలని నాయకులతో కలిసి ఆయన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ప్రధాన రహదారిపై ధర్నా చేయడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారి ధర్నా, నిరసన కార్యక్రమాన్ని విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మోసపూరిత కాల్స్ పై ప్రజలకు ట్రాయ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగష్టు 22 ట్రాయ్ నుంచి చేస్తున్నట్లుగా చెప్పుకుంటూ ప్రజలకు రికార్డు చేసిన కాల్స్ వస్తున్నాయని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) దృష్టికి వచ్చింది. త్వరలోనే తమ నంబర్లను బ్లాక్ చేస్తామని, వ్యక్తిగత సమాచారం ఇవ్వాలంటూ కొందరు ప్రజలను బెదిరిస్తున్నారు.

మెసేజ్‌లు లేదా ఇతరత్రా మార్గాల్లో మొబైల్ నంబర్ రద్దు చేయడం గురించి ట్రాయ్ ఎకాఎకి వినియోగదారులను సంప్రదించే అవకాశం లేదు. ఇలాంటి పనుల కోసం కస్టమర్లను సంప్రదించడానికి ట్రాయ్ తృతీయ పక్ష (థర్డ్ పార్టీ) సంస్థలకు అధికారం ఇవ్వలేదు. అందువల్ల ట్రాయ్ నుండి వచ్చినట్లు చెప్పుకునే, మొబైల్ నంబర్ రద్దు చేస్తామంటూ బెదిరించే ఏదైనా సమాచారం (కాల్, సందేశం, నోటీసు) మోసపూరితమైనదిగానే పరిగణించాలి, వాటిని ప్రోత్సహించకూడదు.

బిల్లు, కేవైసీ, దుర్వినియోగం కారణంగా ఏదైనా మొబైల్ నంబర్ రద్దు చేయటానికి సంబంధించిన సమాచారం టెలికాం సర్వీస్ ప్రొవైడర్(టీఎస్పీ) ద్వారా వినియోగదారులకు అందుతుంది.

వీటి విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. భయపడకుండా, మోసగాళ్ల బారిన పడకుండా చూసుకోవాలి. టెలికాం సంస్థల అధికారిక కాల్ సెంటర్లు, కస్టమర్ సర్వీస్ సెంటర్లను సంప్రదించడం ద్వారా ఇలాంటి కాల్స్ లేదా సమాచారాన్ని నిర్ధారణ చేసుకోవాలి.

సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు సిఎస్ఐఆర్ టెక్నాలజీలు బదిలీ చేయడంపై శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి సంతకాలు

న్యూఢిల్లీ, ఆగష్టు 22 దేశంలోని సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు ఎంపిక చేసిన సిఎస్ఐఆర్ టెక్నాలజీలు బదిలీ చేయడంపై శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి (సిఎస్ఐఆర్), లఘు ఉద్యోగ్ భారతి (ఎల్ యుబి) మధ్య అవగాహనా పత్రంపై (ఎంఓయు) 2024 ఆగస్టు 21వ తేదీన సంతకాలు జరిగాయి. సిఎస్ఐఆర్ ప్రధాన కార్యాలయంలో సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్, ఎల్ యుబి అఖిల భారత కార్యదర్శి, ఎల్ యుబి అధ్యక్షుల సమక్షంలో ఎంఓయుపై సంతకాలు జరిగాయి. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహించే అఖిల భారత స్థాయి సంస్థ లఘు ఉద్యోగ్ భారతి. కంపెనీల చట్టం సెక్షన్ 8 కింద ఏర్పాటై 1994 నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎల్ యుబి 27 రాష్ట్రాల్లో 575 జిల్లాలకు విస్తరించింది. 51000 పైగా సభ్యత్వం కలిగి ఉంది.

ఎల్ యుబి పరిధిలోని గుర్తింపు పొందిన ఎంఎస్ఎంఇలకు 100 రోజుల్లోగా సిఎస్ఐఆర్ కు చెందిన 100 సాంకేతిక ఆవిష్కరణలు/టెక్నాలజీలు/ఉత్పత్తులు బదిలీ చేయడం ఈ ఎంఓయు లక్ష్యం. అలాగే ఎంఎస్ఎంఇలకు ప్రత్యేక ఆసక్తి కలిగిన సిఎస్ఐఆర్ పరిధిలోని విభాగాల్లో కొత్త టెక్నాలజీల అభివృద్ధి పై సలహాలు, సూచనలు అందించడంతో పాటు సమస్యలేవైనా ఉంటే వాటికి పరిష్కారాలు సూచించేందుకు కూడా ప్రయత్నిస్తారు. ప్రధానంగా టెక్నాలజీల అభివృద్ధి, నియంత్రణాపరమైన నిబంధనలకు కట్టుబడడం, మార్కెట్ పరిధి విస్తరించుకోవడం, ఎగుమతి ప్రోత్సాహకాలు/దిగుమతి ప్రత్యామ్నాయాలపై సహాయం అందచేస్తారు.

డిఎస్ఐఆర్ కార్యదర్శి, సిఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.కలైసెల్వి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఐఎండి అధిపతి డాక్టర్ ఆర్.పి.సింగ్, టిఎండి అధిపతి డాక్టర్ విభా మల్హోత్రా సాహ్ని, సిఎస్ఐఆర్ కు చెందిన ఇతర ప్రముఖులు డాక్టర్ దేబశిష్ బందోపాధ్యాయ, డాక్టర్ మహేశ్ కుమార్, శ్రీమతి దీప్తి శర్మ దుల్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎల్ యుబి నుంచి శ్రీ ఘనశ్యామ్ ఓఝా, శ్రీ ఓం ప్రకాశ్ గుప్తా, శ్రీ దివాన్ చంద్, శ్రీమతి ఆర్తి సెహగల్, ఇతర సభ్యులు హాజరయ్యారు.

ఎంఓయు సంతకం కార్యక్రమం సందర్భంగా 6 సిఎస్ఐఆర్ లాబ్‌లు... సిఎన్ఐఆర్-సిఎన్ఐఓ, సిఎన్ఐఆర్-ఐఎంఎంటి, సిఎన్ఐఆర్-ఎన్ఏఎల్, సిఎస్ఐఆర్-ఎన్బిఆర్ఐ, సిఎస్ఐఆర్ -సిఎస్ఎంసిఆర్ఐ, సిఎస్ఐఆర్-సిఎఫ్ టిఆర్ఐ నుంచి వివిధ కంపెనీలకు 15 టెక్నాలజీలను బదిలీ చేశారు.

బదిలీ చేసిన టెక్నాలజీల్లో విభిన్న రంగాలకు చెందిన పెస్టిసైడ్ డిటెక్షన్ కిట్ (క్రిమినాశనుల గుర్తింపు కిట్); మల్టీ-కాప్టర్ డ్రోన్లు, ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టమ్ (వాయు నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థ), బయోమాస్ నుంచి వెలికి తీసిన పొటాష్ అధికంగా గల బయోచార్, గ్లుటెన్ రహిత బిస్కుట్లు ఉన్నాయి.

సిఎస్ఐఆర్ కు సంబంధించినంత వరకు ఈ టెక్నాలజీల బదిలీ వల్ల మార్కెట్ పరిధి పెరుగుతుంది. అన్ని రకాల నియంత్రణా నిబంధనలకు లోబడి ఎగుమతుల ప్రోత్సాహం, దిగుమతి ప్రత్యామ్నాయాలు అందుబాటులోకి వస్తాయి. ఎల్ యుబి పరిధిలోని యూనిట్లు/ఎంఎస్ఎంఇలకు తక్కువ వ్యయాలతో కూడిన సిఎస్ఐఆర్ టెక్నాలజీలు అందుబాటులోకి రావడం వల్ల కార్యకలాపాల్లో సమర్థత పెరుగుతుంది. సమాజానికి సిఎస్ఐఆర్ అందిస్తున్న సేవలపై చైతన్యం కూడా ఏర్పడుతుంది.

ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, ఆగష్టు 22 : (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా నేత పరికపల్లి శ్రీనివాస్. మత్స్యశాఖలో ఉన్న పలు సమస్యలపై,నూతన సభ్యత్వాలపై ఎంపీతో చర్చించి అధికారులతో మాట్లాడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడల నరేంద్ర నాయుడు, కోమట్లగూడెం సొసైటీ మత్స్యశాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు, ఉటుకూరి రంజిత్, పడిమల నరేష్, కావూరి శ్రీను, తదితరులున్నారు.

తిరుమలగిరి సంఘటనపై విచారణ జరిపించాలి : జగదీష్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 22 :కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలు బయటపడొద్దనే హింసను ప్రేరేపిస్తున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్లోనే బీఆర్ఎస్ పై దాడులు జరుగుతున్నాయని తెలిపారు.రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారు. పోలీసుల సమక్షంలోనే శిబిరాన్ని కూల్చివేశారు. కాంగ్రెసుతో కలిసి పోలీసులు పనిచేస్తున్నట్లుగా ఉందని అనుమానం వ్యక్తం చేశారు. రుణమాఫీపైఇప్పటి వరకు స్పష్టమైన ప్రకటన లేదు. చెయ్యని రుణమాఫీకి కాంగ్రెస్ ప్రచారాలతో దంబాచారాలకు పోతున్నదని మండిపడ్డారు.

రుణమాఫీ పై రైతులు స్వచ్ఛందంగా ఆందోళనలు చేస్తున్నారు. స్వయానా మంత్రులే పూర్తిస్థాయిలో మాఫీ కాలేదని చెబుతున్నా ప్రభుత్వం కవరింగ్ చేస్తున్నది. దాడులు చేసి రెచ్చగట్టాలని చూస్తున్నారు. ఎన్ని దాడులు చేసినా ప్రజల కోసం అనుభవించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

అచ్యుతాపురం ఘటనపై ఉన్నతస్థాయి విచారణ కమిటీ : చంద్రబాబు

అమరావతి, ఆగష్టు 22 :విశాఖపట్నం అచ్యుతాపురం సెజ్ లో జరిగిన ఘోర దుర్ఘటనపై ఉన్నతస్థాయి విచారణ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గురువారం ఘటనలో మరణించిన కుటుంబాలను, గాయపడ్డ బాధితులను చంద్రబాబు పరామర్శించారు. అనంతరం రియాక్టర్ పేలిన ఫార్మా కంపెనీని సందర్శించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అచ్యుతాపురంలో మీడియా సమావేశంలో ఘటన వివరాలను, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఘటన జరిగిన ఫార్మా కంపెనీ యాజమాన్యంలోనూ అంతర్గత సమస్యలున్నట్లు గుర్తించామని తెలిపారు. పరిశ

ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ఉద్యమిస్తాం : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, ఆగష్టు 22 :బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకి సకాలంలో రుణమాఫీ, రైతు బంధు, విత్తనాలు అదజేశాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా తప్పుడు హామీలను చూసి రైతులు మోసపోయారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. షరతులు లేకుండా రైతుల రుణాలు మాఫీ చేయాలని తెలంగాణ కూడలి లో నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అబద్దాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకి ఇచ్చిన హామీలని మరిచిందన్నారు.

ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద వోట్లు పెట్టి మోసం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం రకరకాల అంక్షలు పెడుతూ కొంత మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసారని తెలిపారు. రుణమాఫీ కాలేదని.. రైతు బంధు రాలేదని.. కనీసం పిండి సంచులు కూడా అందటం లేదని ఏ గ్రామానికి వెళ్లిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. బ్యాంకుల వద్ద రైతులు ఆందోళన చేస్తుంటే తిన్నది అరుగాక చేస్తున్నారని ప్రభుత్వంలో ఉన్న వారు మాట్లాడుతున్నారని అనడం వారి అహంకారానికి నిదర్శమన్నారు.

రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆందోళన చేస్తుంటే రాజకీయ దీక్షలు అంటున్నారు. పది ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో తెలంగాణ అభివృద్ధి చేస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణను వెన్నక్కి తీసుకుపోయే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారానికి పార్టీలకు అతీతంగా పోరాటం చేద్దామన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రజాస్వామ్య బద్దంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

శాంతియుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు నిర్వహించాలి: సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్, ఆగష్టు 22 : రాష్ట్రంలో జరిగే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేశ్ చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. గణేశ్ ఉత్సవాల ఏర్పాట్లపై నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో పోలీసులు కమిషనర్ బుధవారం పోలీస్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గణేశ్ విగ్రహాల ప్రతిష్టాపనకు ముందు నుంచే మండపాల నిర్వాహకులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ వేడుకల్లో శాంతి భద్రతల సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని, ఇందుకు పౌర విభాగాలను సమన్వయం చేసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, నీటిపారుదల, విద్యుత్, రవాణా.. తదితర శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకోవాలన్నారు. నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని, డయల్ 100కు వచ్చే కాల్స్‌కు సత్వరమే స్పందించాలని, సీసీటీవీలను విస్తృతంగా వినియోగించుకుంటూ విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలన్నారు. మండపాలలో డీజేలకు అనుమతి లేదన్నారు. మండపంలో తప్పని సరిగా వలంటీరీలు రోజంతా ఉండాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ పరికరాలను వాడాలని, ప్రతి గణేశ్ మండపం వద్ద విధిగా పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలందరి సహకారంతో గణేశ్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలన్నారు. సోషల్‌మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, వదంతులు ప్రజలు నమ్మవద్దన్నారు. వదంతులు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు రాజేశ్ చంద్ర, అరవింద్ బాబు, పద్మజ, ప్రవీణ్‌కుమార్, సునీతారెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్, మురళీధర్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం, ఆగష్టు 22 : (నేటినిజం ప్రతినిధి): గురువారం నాడు ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్, సోదరుడు నత్యనారాయణ యాదవ్-పద్మల కూతురు మౌనిక-నాగరాజు, కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన నల్లపునేని వినోద రావు-రాణిల ఏకైక కుమారుడు సురేష్-దివిజ హరిత, సాతానిగూడెం గ్రామానికి చెందిన దుద్దుకూరి రంగారావు-విజయలక్ష్మిల ఏకైక పుత్రిక అఖిల-వరప్రసాద్, కామేపల్లి గ్రామానికి చెందిన వాసంశెట్టి వసంతరావు-విజయల కుమారుడు అవినాష్-రవళి, నెలకొండపల్లి మండలం ఆచార్ల గూడెం గ్రామానికి చెందిన జడ శ్రీనివాసరావు-శ్రీదేవిల కుమారుడు వినయ్ కుమార్-పావనిల వివాహ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతే కాకుండా ఇటీవల బావిలో పడి మృతి చెందిన పండితాపురం గ్రామానికి చెందిన ధర్మసోత్ నాగమణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భర్త ధర్మసోత్ కిషన్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాసాల మోహన్ రావు, షేక్ ఫతే మహమ్మద్, భానోత్ నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, కొమ్మినేని శ్రీను, కొమ్మినేని అప్పారావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఇంజం వెంకటేశ్వర్లు, జలగం మంగపతి రావు, చిలకల లింగయ్య, ఆవుల బాబు, ఆవుల కొండయ్య, సుంకనబోయిన సత్యనారాయణ, పెద్ద వెంకన్న, మల్లెల అనంత రాములు, అంబడిపూడి సత్యం, వధూవరుల బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ఆందోళన చెందవద్దు:పరికపల్లి శ్రీనివాస్

- 2లక్షల వరకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది

- సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారులను కలవాలి

- మాటఇస్తే తప్పనిపార్టీ కాంగ్రెస్ పార్టీ

ఖమ్మం, ఆగష్టు 22 (నేటినిజం ప్రతినిధి) :21 సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీలో ఆలస్యం జరిగిన రైతులకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడతల వారీగా వారి ఖాతాలో డబ్బులు జమ చేశామని, మరల రైతులు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఇచ్చేలా తమ ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారనీ అన్నారు. కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయ ని,దీన్ని రైతులు గమనించాలని కోరారు.

గత పదేళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగం అయ్యారని, ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తుంటే దాన్నిచూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం లాగా లక్ష రుణమాఫీకి ఐదేండ్ల సమయం తీసుకోలేదని, అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఇచ్చిన మాట తప్పకుండా రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రుణమాఫీ కానీ రైతులు అందోళన చెందవద్దని సంభందిత క్లస్టర్ వ్యవసాయశాఖ అధికారుల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందన్నారు.

10 రోజుల పాటు అన్ని శ్రీవారి ప్రత్యేక దర్శనాలు రద్దు...

తిరుపతి, ఆగష్టు 22 :తిరుమల శ్రీవారి ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను అక్టోబరు 3 నుండి 12వ తేదీ వరకు టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తిరుమల శ్రీవారి నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో స్వామి వారి వాహన సేవలు వీక్షించేందుకు తిరుమలకు సామాన్య భక్తులు సాధారణం కంటే ఎక్కువ సంఖ్యలో హాజరు అవుతారని భావిస్తున్న టీటీడీ, ఈ నిర్ణయాన్ని ప్రకటించింది.

శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు సంతృప్తికరంగా దర్శనం కల్పించేందుకు బ్రహ్మోత్సవాలలో బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.

ఇందులో భాగంగానే బ్రహ్మోత్సవాలు కు అంకురార్పణ జరిగే అక్టోబరు 3 నుండి 12 చక్రస్నానం నిర్వహించేంత వరకు ప్రతి రోజు వయో వృద్ధులు, దివ్యాంగులు, చిన్న పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను సైతం టీటీడీ రద్దు చేసింది. వీఐపీ బ్రేక్ దర్శనాలను ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే టీటీడీ పరిమితం చేసింది. భక్తులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని టీటీడీ కోరింది.

పేదలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే గోపీనాథ్

హైదరాబాద్, ఆగష్టు 22 : పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. గురువారం వెంగళరావునగర్ డివిజన్,షేక్ పేట్ డివిజన్ లకు సంబంధించిన ఐదుగురు లబ్దిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ.. పేదలకు ఏ కష్టమొచ్చినా తాను అండగా నిలబడతానని పేర్కొన్నారు.

నియోజక అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసేందుకు అందరూ సహకరించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజక అభివృద్ధికి అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో అధునాతన డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్, ఆగష్టు 22 : : భారతదేశంలో ప్రముఖ డయాగ్నస్టిక్ సర్వీస్ ప్రొవైడర్ మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అధునాతన డయాగ్నస్టిక్ సెంటర్‌ను వరంగల్లో గురువారం ప్రారంభించారు. ఇది ఈ ప్రాంతంలో మొట్ట మొదటి మెట్రోపాలిస్ ప్రయోగశాలగా గుర్తించబడింది. అత్యాధునిక రోగ నిర్ధారణ సేవలు అందించనుంది. 1,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ప్రాథమిక పాథాలజీ నుంచి అధునాతన మాలిక్యులర్ డయాగ్నస్టిక్స్ వరకు విస్తృతమైన పరీక్షలను అందిస్తూ నెలకు 15,000 నమూనాలను నిర్వహించడానికి ఇది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ లిమిటెడ్, సౌత్, ఈస్ట్ ఇండియా, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ బాలకృష్ణన్ జే మాట్లాడుతూ వరంగల్లో మా మొదటి డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభించామన్నారు. ఆరోగ్య సంరక్షణ అభివృద్ధి చేయడం, టైర్ 2, టైర్ 3 నగరాల్లో సేవలను విస్తరించడం అనే మా మిషన్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని తెలిపారు. ఈ కేంద్రం అధునాతన సాంకేతికత, నైపుణ్యం కలిగిన నిపుణుల ద్వారా కచ్చితమైన, వేగవంతమైన, సమగ్రమైన రోగ నిర్ధారణను అందించడం ద్వారా వరంగల్లో ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుందన్నారు. స్థానిక ఆసుపత్రులు, నిపుణులు, సాధారణ వైద్యులు, ప్రభుత్వంతో కలిసి రోగులకు ఆరోగ్య సంరక్షణ ప్రయాణంలో మద్దతు ఇవ్వడానికి ఎదురు చూస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ లిమిటెడ్, తెలంగాణ, ఏపీ రీజినల్ చీఫ్ ఆఫ్ ల్యాబ్ డాక్టర్ సురేష్ డీఆర్ మాట్లాడుతూ వరంగల్ కు కచ్చితమైన డయాగ్నోస్టిక్స్, సూపర్ స్పెషాలిటీ పాథాలజీ సేవలలో మా నైపుణ్యాన్ని విస్తరించడం సంతోషంగా ఉందన్నారు. ఇది వెల్నెస్, క్రానిక్ డిసీజ్ మేనేజ్‌మెంట్, ఆంకాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఇమ్యునాలజీ వంటి సంక్లిష్ట రంగాలకు ఆధునిక సాంకేతికత, నైపుణ్యం కలిగిన నిపుణుల మద్దతుతో కచ్చితమైన రోగ నిర్ధారణ, రోగి కేంద్రీకృత సంరక్షణలో కొత్త ప్రమాణాలను సెట్ చేయడానికి అంకితభావంతో ఉన్నామన్నారు. మెట్రోపాలిస్ హెల్త్‌కేర్ భారతదేశం, విదేశాలలో ఒకే గొడుగు కింద ఉంది. దశాబ్దాల అనుభవం ఈ హెల్త్‌కేర్ సొంతం. అధిక నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో ప్రసిద్ధి చెందింది. అనేక నాణ్యతా అక్రిడిటేషన్‌లు పొందింది. మెట్రోపాలిస్ విస్తృత టెస్టుల కోసం భారతీయ రిఫరెన్స్ రేంజ్‌ను అభివృద్ధి చేసింది. దీనిని ఇప్పుడు దేశవ్యాప్తంగా వేలాది ప్రయోగశాలలు ఉపయోగిస్తున్నాయి.

రాష్ట్రపతి చేతుల మీదుగా నేషనల్ జియోసైన్స్ అవార్డుల ప్రదానం

న్యూఢిల్లీ, ఆగష్టు 22 :భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము 'నేషనల్ జియోసైన్స్ అవార్డ్స్-2023'ను మంగళవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్ లో ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ, 2047కల్లా అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్న భారత దేశం లక్ష్యాన్ని సాధించాలంటే ఖనిజ ఉత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించడం ముఖ్యమన్నారు. ప్రభుత్వం నేషనల్ జియోసైన్స్ డేటా రిపోజిటరీ పోర్టల్ ద్వారా జియోసైంటిఫిక్ డేటాను సమన్వయ పరచడం, ఖనిజ వనరుల అన్వేషణలో, గనుల తవ్వకాలలో కృత్రిమ మేధ తో పాటు కొత్తగా ఉనికిలోకి వస్తున్న సాంకేతిక తలను ఉపయోగించడం వంటి అనేక ప్రయత్నాలను చేస్తుండడం సంతోషం కలిగిస్తోందని రాష్ట్రపతి అన్నారు. ఈ చర్యలు మనం మన ప్రాకృతిక సంపదను గురించి అవగాహనను ఏర్పరచుకొని దానిని సరైన రీతిలో ఉపయోగించేటట్టు చేస్తాయన్న విశ్వాసాన్ని రాష్ట్రపతి వ్యక్తం చేశారు.

అభివృద్ధి బాటలో మున్ముందుకు సాగిపోతున్న భారతదేశం కర్బన ఉద్గారాలను నికరంగా 'సున్నా' స్థాయికి చేర్చాలని నిశ్చయించుకొందని రాష్ట్రపతి అన్నారు. స్వచ్ఛ శక్తి ని పెద్ద ఎత్తున వినియోగించాలన్న మన ప్రయాసలు ఈ లక్ష్యానికి అనుగుణంగానే ఉన్నాయన్నారు. పలు విధాల కాలుష్యానికి పెద్దగా తావు ఉండని 'హరిత' లక్ష్యం దిశలో పయనించడానికి క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ వంటి ఖనిజాల పైన ఇప్పటికన్నా ఎక్కువ శ్రద్ధను తీసుకోవలసిన అవసరం ఉందని శ్రీమతి ద్రౌపది ముర్ము స్పష్టంచేశారు. 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్' ను ఏర్పాటు చేయడం దేశం స్వయంసమృద్ధంగా రూపొందించడంలో సాయపడుతుందని, అంతేకాక ఆర్థిక అభివృద్ధికి, కాలుష్యానికి పెద్దగా తావు ఉండని హరిత దశకు చేరుకోవడానికి అవసరమైన మహత్వపూర్ణ ఖనిజాల వేల్యూ చైన్ ను కూడా పటిష్టపరచ గలుగుతుందన్న విశ్వాసాన్ని రాష్ట్రపతి వ్యక్తం చేశారు. కొందచరియలు విరిగిపడటం అనే సమస్యతో సతమతం అవుతున్న రాష్ట్రాలన్నింటికి ముందస్తు అపాయ సూచనను జారీ చేయడానికి గాను కోల్ కతా లో నేషనల్ లాండ్ స్లయిడ్ ఫోర్ కాస్టింగ్ సెంటరును ఏర్పాటు చేసిన విషయం తెలిసి రాష్ట్రపతి సంతోషాన్ని వ్యక్తంచేశారు. కొండచరియలు విరిగిపడటం, వరదలు వంటి ఆపదల వల్ల వాటిల్లే హాని, నష్టం కనీస స్థాయికి పరిమితం అయ్యే విధంగా మన వ్యవస్థలను అసఫలం అయ్యేం దుకు ఎంతమాత్రం తావులేనివిగాను, కచ్చితత్వంతో కూడినవిగాను తీర్చిదిద్దాలని రాష్ట్రపతి స్పష్టంచేశారు. భారతదేశం భూవిజ్ఞ?న శాస్త్ర చరిత్ర దేశంలోని శిలలు, మైదానాలు, శిలాజాలు, సముద్ర సంబంధిత పొరలలోను నిక్షిప్తమై ఉందని, దీనిని మన భౌమ వారసత్వంగా మనం వ్యవహరించ వచ్చని రాష్ట్రపతి అన్నారు. జియో-టూరిజమ్, జియో-హెరిటేజ్ స్థలాల ప్రాముఖ్యాన్ని తెలుసుకోవాలని యువతకు రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు. జియో-టూరిజమ్ ప్రజలను జియోసైన్స్ రంగంలో చేరేందుకు ప్రోత్సహించే మాధ్యమం కాగలుగుతుందని ఆమె అన్నారు. జియోసైన్సెస్ కు చెందిన వేరు వేరు రంగాలలో ప్రశంసయోగ్యమైన కార్యసాధనలను నెరవేర్చిన, విశేష సేవలను అందించిన వ్యక్తులను, బృందాలను సత్కరించాలన్న ధ్యేయంతో నేషనల్ జియోసైన్స్ అవార్డు ను ఇవ్వడాన్ని ప్రభుత్వ గనుల శాఖ మొదలుపెట్టింది.

టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళం

తిరుపతి, ఆగష్టు 22 :కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నారు. 11 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.12 కోట్లు వచ్చిందన్నారు.

కాకినాడకు చెందిన ప్రసన్న కోట విరూపా పవర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి 1,116 విరాళంగా అందించారు. ఇందుకు సంబంధించిన చెక్కును దాత కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలోఅదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు.

తన ఉనికిని విస్తరించడంలో భాగంగా వరంగల్‌లో కొత్త షోరూమ్‌నుప్రారంభిస్తున్న గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్

హైదరాబాద్, ఆగష్టు 22 : గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్, ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమలోఅగ్రగామి, వరంగల్‌లో తన మొట్టమొదటి షోరూమ్‌ను ప్రారంభిస్తుంది. ముఖ్య అతిథి ఆధ్వర్యంలో ప్రారంభ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వ్యూహాత్మక విస్తరణసంస్థకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, ఎందుకంటే ఇది తెలంగాణలోసుస్థిరమైన మొబిలిటీ పరిష్కారాలను తీసుకువస్తుంది.

భవ్య EV మోటార్స్ బ్యానర్‌పై నిర్వహిస్తున్న ఈ కొత్త షోరూమ్, వరంగల్‌లోని హంటర్రోడ్డులో ఓరుగల్లు పెట్రోల్ బంక్ ఎదురుగా ఉంది. ఆకట్టుకునే 1200 చదరపు అడుగులవిస్తీర్ణంలో, గోదావరి నుండి అత్యాధునిక ఎలక్ట్రిక్ వాహనాల సమగ్ర అనుభవాన్నివినియోగదారులకు అందించడానికి ఈ ఫెసిలిటీ రూపొందించబడింది. అదనంగా, 800 చదరపు అడుగుల అత్యాధునిక సేవా కేంద్రం గోదావరి EV యజమానులకు అమ్మకాలతర్వాత మద్దతును అత్యుత్తమంగా అందిస్తుంది.

శ్రీ హైదర్ ఖాన్, CEO, గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్, వరంగల్‌లో కంపెనీ ప్రారంభం గురించితన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ ఇలా అన్నారు, "చారిత్రాత్మకమైన వరంగల్ నగరానికి మావినూత్న మరియు పర్యావరణ అనుకూల రవాణా పరిష్కారాలను తీసుకురావడం మాకుఆనందంగా ఉంది. ఈ షోరూమ్ భారతదేశం అంతటా స్థిరమైన మొబిలిటీ నిఅందుబాటులోకి తీసుకురావడంపట్ల మా నిబద్ధతను సూచిస్తుంది. వరంగల్ ప్రజలు, వారి గొప్ప సాంస్కృతిక వారసత్వం మరియు భవిష్యత్తు దిశగా ఆలోచించే విధానంతో, గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ అందించే భవిష్యత్తు రవాణాను స్వీకరిస్తారని మేమునమ్ముతున్నాము.

వరంగల్‌లోని మొదటి గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ షోరూమ్‌గా, భవ్య EV మోటార్స్ తనవినియోగదారులకు ప్రత్యేకమైన ప్రతిపాదనను అందిస్తోంది. డీలర్‌షిప్‌లో ఎలక్ట్రిక్వాహనాలపై విస్తృతమైన పరిజ్ఞానం ఉన్న కస్టమర్ సర్వీస్-ఓరియెంటెడ్ సిబ్బంది బృందంఉంది, వీరు వరంగల్‌లోని గోదావరి EV యజమానులు నిపుణుల మార్గదర్శకత్వంపరియు సమర్థవంతమైన మద్దతును పొందేలా చూస్తారు. శ్రీ కుందూరు శ్రీనివాస్ రెడ్డి, యజమాని, భవ్య EV మోటార్స్, భాగస్వామ్యంపై తనఆలోచనలను పంచుకున్తోఇలా అన్నారు, "గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ వారి అసాధారణశ్రేణి ఎలక్ట్రిక్ వాహనాలను వరంగల్‌కు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. మాషోరూమ్ మా కస్టమర్‌లకు సాటిలేని అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. మా అనుభవజ్ఞులైన సిబ్బందికి EVపై గల లోతైన అవగాహన మరియు కస్టమర్ సంతృప్తిపట్ల నిబద్ధతతో, మేము వరంగల్ మరియు పరిసర ప్రాంతాలలో ఎలక్ట్రిక్ వాహనాలవిభాగంలో అగ్రగామిగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. షోరూమ్‌లో ఎబ్లూ స్కిన్, ఎబ్లూ ఫ్రిల్, ఎబ్లూ ఫీయో, ఎబ్లూ రోజీ, ఎబ్లు రెయినో మరియుఎబ్లూ రీనో DV వంటి మోడళ్లతో సహా గోదావరి నుండి ఆకట్టుకునే ఎలక్ట్రిక్ వాహనాల శ్రేణిఉంటుంది. కస్టమర్‌లు ఈ వాహనాలను చూడటానికి మరియు స్థిరమైన రవాణా యొక్కభవిష్యత్తును ప్రత్యక్షంగా అనుభవించడానికి అవకాశం ఉంటుంది.

మేట్ సియ 2024లో ఇంటి ఇంటీరియర్స్‌ను 68వ సంవత్సరాల అనుభవాన్ని ప్రదర్శిస్తున్న డ్యూరోప్లై మేట్ సియ 2024

హైదరాబాద్, ఆగష్టు 22 :డ్యూరోప్లై, ప్రముఖ ప్లైవుడ్ ప్లేయర్‌లలో అత్యంత గొప్ప వారసత్వం గలది, రాబోయే మేట్ సియ 2024లో తన అద్భుతమైన 68వ సంవత్సరం వారసత్వాన్ని అందిస్తూ అందమైన ఇంటి ఇంటీరియర్‌లను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంది. డ్యూరోప్లై దాని అగ్రశ్రేణి ప్లైవుడ్, వెనీర్లు, డోర్లు బ్లాక్‌బోర్డ్‌ల శ్రేణితో కస్టమర్-కేంద్రీకృతఆవిష్కరణకు సంబంధించిన గొప్ప వారసత్వాన్ని ప్రదర్శిస్తోంది. మేట్ సియ అనేది భారతదేశపు అతిపెద్ద నిర్మాణ సామగ్రి ప్రదర్శన, ఆగస్టు 22-25, 2024న యశోభూమి ద్వారక, న్యూఢిల్లీలో జరుగుతుంది, బిల్డింగ్ మెటీరియల్స్ పరిశ్రమలోని సంస్థలన్నింటినీ ఒకే పైకప్పు క్రిందకు తీసుకువస్తుంది. అత్యుత్తమ నాణ్యమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన డ్యూరోప్లై, ప్రదర్శనలో ప్రసిద్ధి చెందిన, గౌరవప్రదమైన అత్యంత ప్రజాదరణ గల సంస్థగా ఎదిగింది, టాప్ ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు, బిల్డర్లు ఛానెల్ భాగస్వాములు దీన్ని సందర్శిస్తారు. ఇందులో పాల్గొనడంపై వ్యాఖ్యానిస్తూ, అఖిలేష్ చిట్లాంగియా, యండి, సిడ్యూరోప్లై ఇలా అన్నారు, "68వ సంవత్సరాల మా వారసత్వాన్ని ఇంటి ఇంటీరియర్స్‌ను అందంగా తీర్చిదిద్దడంలో అందించడం మాకు చాలా గర్వకారణంగా ఉంది. హస్తకళ కస్టమర్-కేంద్రీకృత సొల్యూషన్‌లకు మా అంకితభావంగా, మా పెవిలియన్ నిజమైన ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది, తద్వారా సందర్శకులు మాకు గర్వకారణమైన ఇన్నోవేషన్ లీడ్ క్వాలిటీని అనుభూతి చెందుతారు. డ్యూరోప్లై సంస్థ నడిబొడ్డున ఒక ప్రత్యేకమైన మరియు ఆకర్షణీయమైన ఇన్‌స్టాలేషన్ ఉంది: డ్యూరో ప్లైవుడ్ నుండి రూపొందించిన చెట్టు - 'ది ట్రీ ఆఫ్ లైఫ్.' ఈ చెట్టు కొనల వద్ద డ్యూరో లోగో ఉంది, ఇది సంస్థ యొక్క శాశ్వతమైన వారసత్వాన్ని, దాని నిబద్ధతను సూచిస్తుంది. ఇంటి ఇంటీరియర్స్ అసమానమైన హస్తకళ ద్వారా తరతరాలకు మధురమైన జ్ఞాపకాలను సృష్టిస్తుంది, ఇది దాని పేరు 'ది ట్రీ ఆఫ్ లైఫ్'ను సముచితంగా సమర్థిస్తుంది. డ్యూరోప్లీ ఎగ్జిబిషన్‌లో దాని ఉత్పత్తుల శ్రేణి: ప్లైవుడ్, డోర్స్, వెనీర్స్ బ్లాక్‌బోర్డ్‌లను ప్రదర్శించనుంది. డ్యూరో టైటానియం, దాని పేరుకు తగినట్లుగా, చేతితో ఎంచుకున్న ఎఎఎ గ్రేడ్ లాగ్‌ల నుండి తయారు చేయబడిన బలం, మన్నిక మరియు ఫ్లెక్సిబిలిటీల అసమానమైన కలయిక. డ్యూరో టవర్ బోర్డ్ ఉ ప్లై బడ్జెట్ స్నేహ వినియోగదారులకు మహోన్నతమైన దీర్ఘాయువు, బలం మన్నికను అందిస్తుంది.